
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



కృష్ణా జిల్లా వార్తలు

బుధవారం 10 సెప్టెంబరు 2025

హార్బర్ అవస్థలు!

గిలకలదిండి హార్బర్‌లో నత్తనడకన పనులు

సముద్ర ముఖద్వారం వద్ద ఇసుక మేటలు

- మొక్కుబడిగా పూడికతీత పనులు
- ఇటీవల చిక్కుకున్న రెండు బోట్‌లు
- ఒక బోట్ ధ్వంసం కావడంతో రూ.40 లక్షల నష్టం
- ఆందోళనలో బోట్‌ల యజమానులు
- మిగిలిన పనుల్లోనూ అదే నిర్లక్ష్యం



గిలకలదిండి హార్బర్ వద్ద కాలువ

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: గిలకలదిండి హార్బర్ నుంచి ఉన్న కాలువలో 2.50 కిలోమీటర్ల దూరం బోట్లు ప్రయాణించి సముద్ర ముఖద్వారం గుండా కడలిలోకి వెళ్లాలి. ముఖద్వారం ఇసుక మేటలతో పూడిపోవడంతో చేపల వేట సాగించి బయటకు వచ్చేబోట్లు, చేపల వేటకు సముద్రంలోకి వెళ్లే బోట్‌లు సముద్రపు పోటు వచ్చేవరకు ఆగి, అప్పుడు రాకపోకలు సాగించాల్సిన దుస్థితి గతంలో ఉండేది. కొన్ని సందర్భాల్లో బోట్లు ఇసుక మేటపై చిక్కుకుపోయి సముద్రపు అలల తాకిడికి పగిలి పోయేవి. దీంతో ఎన్నో సంవత్సరాలుగా సముద్ర ముఖ ద్వారం వద్ద పూడిక తీయాలని బోట్ యజమానులు కోరుతూ వచ్చారు. రూ.360 కోట్ల అంచనాలతో 2021 మార్చి నెలలో గిలకలదిండి హార్బర్ పనులతో పాటు సముద్ర ముఖద్వారం వద్ద పూడికతీత పనులు ప్రారంభించారు. ముఖ ద్వారం వద్ద పూడికతీత పనులు సక్రమంగా చేయకపోవడంతో గత ఏడాది కాలంగా సముద్ర ముఖద్వారం వద్ద మళ్లీ ఇసుక మేటలు ఏర్పడ్డాయి. వారం రోజుల కిందట రంగారావు మిగతా 6లో..

30 నెలలు ఆలస్యమైనా..!

2021 మార్చిలో ప్రారంభించిన గిలకలదిండి హార్బర్ పనులు 2023 మార్చి నాటికి పూర్తి చేయాలని నాడు ఒప్పందం జరిగింది. కాంట్రాక్టరు, సబ్‌కాంట్రాక్టర్లు పనులను సక్రమంగా చేయకపోవడం, గత వైసీపీ ప్రభుత్వం బిల్లులు సక్రమంగా మంజూరు చేయకపోవడంతో గతంలో ఈ పనులు కొంతకాలం పాటు నిలిచిపోయాయి. ఆ తర్వాత పనులు ప్రారంభించినా పూర్తిస్థాయిలో చేసేందుకు తగినంత మంది సిబ్బంది, కార్మికులు, యంత్రాలు, మెటీరియల్‌ను కాంట్రాక్టర్లు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. సముద్ర ముఖద్వారం వద్ద కాల్వలో పూడికతీత పనులను చేసే డ్రెడ్జర్లను పక్కనే ఉన్న బందరు పోర్టు పనుల నిమిత్తం ఏడాది క్రితమే తరలించుకుపోయారు.

గిలకలదిండి హార్బర్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. సముద్ర ముఖద్వారం వద్ద ఇసుక మేట వేయడంతో బోట్‌ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. సముద్రపు పోటు వచ్చేవరకు వేచి ఉండి, బోట్‌ల రాకపోకలు సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో ఇటీవల బోట్ యజమానులంతా మంత్రి కొల్లు రవీంద్ర వద్ద తమ ఇబ్బందులను ఏకరువు పెట్టారు. మంత్రి కాంట్రాక్టర్‌ను పిలిపించి మాట్లాడినా సముద్ర ముఖద్వారం వద్ద పూడికతీత పనులు చేసేందుకు రేపు, మాపు అంటూ సాచివేత ధోరణిని కాంట్రాక్టర్ ప్రదర్శించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



సీఎం చంద్రబాబును ఆశీర్వదిస్తున్న వేద పండితులు

దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

22 నుంచి అక్టోబరు 2 వరకు నవరాత్రులు

ఉత్సవాలకు సీఎం చంద్రబాబును ఆహ్వానించిన దుర్గగుడి అధికారులు

ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): విజయవాడ కనకదుర్గమ్మ వారి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 22 నుంచి అక్టోబరు 2 వరకు జరిగే శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ నిమిత్తం దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, దేవస్థానం ఈవో వి.కె.శీనానాయక్, ఆలయ వేద పండితులు, అర్చకులు ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రికి వేద ఆశీర్వచనం, అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. మూలా నక్షత్రం రోజున రాష్ట్ర ప్రభుత్వం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించే ఆనవాయితీ గురించి వివరించి, ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. దేవాలయ అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యుడు వి.శివప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకుడు ఎల్.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రమాణం చేయిస్తున్న విశ్వవిద్యాలయం చాన్సలర్, గవర్నర్ అబ్దుల్ నజీర్, చిత్రంలో పీసీ చంద్రశేఖర్ తదితరులు



స్నాతకోత్సవం

ఎన్టీఆర్ వైద్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 27, 28వ స్నాతకోత్సవాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైద్య విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు పతకాలు, ధ్రువీకరణ పత్రాలను ప్రదానం చేశారు. ప్రజల ఆరోగ్యం వైద్యుల చేతుల్లోనే ఉందని, నూతన మెలకువలు నేర్చుకుంటూ వైద్యరంగాన్ని అగ్రస్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు.

35 సెక్టార్లుగా..

ఇంద్రకీలాద్రిపై సిద్ధమవుతున్న బందోబస్తు

- సుమారు 5వేల మందితో భద్రతా విధులు
- ఇతర జిల్లాల నుంచి రానున్న 2 వేల మంది
- ఈ-డిప్లాయ్‌మెంట్‌లో బందోబస్తు సమాచారం

ఐదు వేల మందితో బందోబస్తు.. 35 సెక్టార్లు.. దసరా శరన్నవరాత్రుల్లో ఇదీ బందోబస్తు లెక్క.. ఇంద్రకీలాద్రిపై 22వ తేదీ నుంచి ప్రారంభమయ్యే శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించి బందోబస్తు లెక్కలను పోలీస్ అధికారులు తేలుస్తున్నారు. ఉత్సవాలకు కౌంట్‌డౌన్ మొదలవ్వడంతో బందోబస్తుకు సంబంధించిన స్కీంను రూపొందించడంలో అధికారులు వేగం పెంచారు. గడిచిన ఏడాది తలెత్తిన పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది బందోబస్తును సిద్ధం చేస్తున్నారు. దీనికి సంబంధించిన కసరత్తు కమిషనర్ కార్యాలయంలో జరుగుతోంది.



(ఆంధ్రజ్యోతి - విజయవాడ): ఇంద్రకీలాద్రిపై గత ఏడాది మారిదిగానే ఈ సారి ఐదు వేల మందితో బందోబస్తును ఏర్పాటు చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. గడచిన సంవత్సరం వరద ముంపు తగ్గిన వెంటనే శరన్నవరాత్రి ఉత్సవాలు వచ్చాయి. వరదల ప్రభావంతో భక్తులు పెద్దగా అమ్మవారి దర్శనానికి రారని అధికారులు భావించారు. ఈ అంచనాలను తారుమారు చేస్తూ భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చారు. వాస్తవానికి ప్రతి శరన్నవరాత్రుల్లో మొదటి ఐదు రోజులు భక్తుల రద్దీ సాధారణంగా ఉంటుంది. మూలా నక్షత్రం రోజు నుంచి రద్దీ పెరుగుతూ ఉంటుంది. గడచిన ఏడాది శరన్నవరాత్రులకు అంకురార్పణ జరిగిన రోజు నుంచి భక్తుల రద్దీ కొనసాగింది. దసరా రోజున అంచనాలకు మించి భక్తులు వచ్చారు. దీంతో అధికారులు ఆ రోజు పూర్తిగా వీఐపీ దర్శనాలను రద్దు చేశారు. చివరి రోజున అప్పటి వరకు సిబ్బంది సరిపడకపోవడంతో అప్పటికప్పుడు గ్రేహౌండ్స్‌ను, ప్లటూన్లను రంగంలోకి దింపాల్సి వచ్చింది. ఈసారి అలాంటి పరిస్థితి లేకుండా తొలి రోజు నుంచి కొన్ని ప్లటూన్లను రిజర్వ్‌లో ఉంచాలని అధికారులు భావిస్తున్నారు. వినాయకుడి ఆలయం మిగతా 6లో..

ఈ-డిప్లాయ్‌మెంట్‌లో వసతి, విధుల సమాచారం

ఈ ఏడాది శరన్నవరాత్రుల్లో బందోబస్తు సిబ్బందికి సమాచారాన్ని ఈ-డిప్లాయ్‌మెంట్ ద్వారా పంపబోతున్నారు. ఇప్పటికే 'ఈ' విధానాన్ని పలు ఈవెంట్లకు ఉపయోగించారు. రాష్ట్రంలో అధికారుల నుంచి సిబ్బంది వివరాలన్నీ ఈ డిప్లాయ్‌మెంట్ యాప్‌లో నిమిడీకృతమై ఉంటాయి. ఎవరెవరికి, ఎక్కడెక్కడ విధులు కేటాయించారో దీని ద్వారా సమాచారం పంపుతారు. వారికి భోజనం, వసతి సదుపాయం ఎక్కడ కల్పించారో ఆ వివరాలు అందులోనే ఉంటాయి. ఆ వసతి కేంద్రాల వద్ద గైడ్ పీసీలను నియమిస్తారు. బందోబస్తు విధులు ఉన్న వారు విజయవాడకు చేరుకుని నేరుగా ఆ వసతి కేంద్రాలకు వెళ్లిపోతారు. శరన్నరాత్రులు ఆరంభం నుంచి ఎవరెవరు ఎక్కడ విధులు నిర్వర్తించాలో ఈ డిప్లాయ్‌మెంట్ ద్వారా సమాచారం పంపుతారు. ఆ సెక్టార్‌కు ఇన్‌చార్జి ఎవరో ఆ అధికారి పేరు, ఫోన్ నంబరును సిబ్బందికి పంపుతారు. అధికారులు ముందుగా సెక్టార్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించి సూచనలు చేస్తారు. వాటిని వారు ఆ సెక్టార్‌లోని సిబ్బందికి చెబుతారు.



రైల్వే బోర్డు అధికారుల సమావేశంలో పాల్గొన్న మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి

త్వరలో మచిలీపట్నం-రేపల్లె రైల్వేలైన్ నిర్మాణం

- ఎంపీ వల్లభనేని బాలశౌరి
- ఢిల్లీలో రైల్వే అధికారులతో సమావేశం

మచిలీపట్నం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లా ప్రజల చిరకాల వాంచగా ఉన్న మచిలీపట్నం-రేపల్లె మధ్య నూతన రైలు మార్గం నిర్మాణానికి త్వరలో అనుమతులు వస్తాయని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. ఢిల్లీలో లోక్‌సభ సబార్డినేట్ లెజిస్లేషన్ చైర్మన్ హోదాలో మంగళవారం రైల్వేబోర్డు చైర్మన్ సతీష్ కుమార్, రైల్వే అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. అధికారులతో ఎంపీ మాట్లాడుతూ మచిలీపట్నం-రేపల్లె మధ్య రైలు మార్గం నిర్మాణం చేస్తే కోల్‌కతా-చెన్నైల మధ్య దూరం 70 కిలోమీటర్ల వరకు తగ్గుతుందన్నారు. అలాగే విజయవాడ జంక్షన్‌పై ట్రాఫిక్ భారం కూడా తగ్గుతుందని తెలిపారు. ప్రయాణ సమయం కలిసి రావడంతో పాటు, సరుకుల రవాణా చార్జీలు కూడా తగ్గుతాయని వివరించారు. దీంతో పాటు మచిలీపట్నం పోర్టు నిర్మాణం త్వరలో మిగతా 6లో..

కేన్సర్ రోగికి ప్రభుత్వ ఆస్పత్రిలో విజయవంతంగా శస్త్రచికిత్స 6లో

అవనిగడ్డలో నామినేటెడ్ పదవుల రచ్చ!

ఒకే మండలానికి కేటాయించటంతో టీడీపీ శ్రేణుల ఆగ్రహం

- మిత్రపక్ష నేతలను ప్రసన్నం చేసుకున్న వారికే పదవులంటూ ఆరోపణలు
- పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి మరీ అసంతృప్తి వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు
- సోషల్ మీడియాలో పోస్టులతో.. తారాస్థాయికి వివాదం



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన నియోజకవర్గ నేతలు

(ఆంధ్రజ్యోతి, అవనిగడ్డ): నామినేటెడ్ పదవుల భర్తీ వ్యవహారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో చిచ్చు రాజేసింది. అధికారంలోకి వచ్చిన 13 నెలల తర్వాత నామినేటెడ్ పదవుల భర్తీ చేపట్టిన అధిష్టానం ఇప్పటి వరకు రాష్ట్రస్థాయిలో మూడు కార్పొరేషన్లకు సంబంధించి డైరెక్టర్ల భర్తీలో అవనిగడ్డ నియోజకవర్గానికి స్థానం కల్పించింది. అయితే పార్టీ నియమించిన మిగతా 6లో..

వైసీపీ రైతు పోరు జిల్లాలో పాక్షికం! | 6 | మున్సిపాలిటీలకు ఆదాయం పెంచాలి: ఆర్డీ



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీ నరసింహారావు

మున్సిపాల్టీలకు ఆదాయం పెంచాలి

» మున్సిపల్ ఆర్డీ నరసింహారావు

గుడివాడ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఉన్న అవకాశాలను వినియోగించుకుని జిల్లాలోని మున్సిపాల్టీలకు మరింత ఆదాయాన్ని పెంచేలా కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ ప్రాంతీయ సంచాలకులు సీహెచ్ నాగనరసింహారావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ, కొన్ని ఆస్తి పన్నుల విషయంలో పన్ను విధింపు తక్కువగా ఉందని, వాటిని సర్వే చేసి సరిచేయాలన్నారు. కొన్నిచోట్ల వివిధ కారణాలతో పన్ను విధించలేదన్నారు. దీనివల్ల మున్సిపాల్టీలే ఆదాయాన్ని కోల్పోతాయన్నారు. ఆస్తిపన్నుల మొత్తాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటే మున్సిపాల్టీలకు 15 నుంచి 20శాతం వరకు ఆదాయం పెరుగుతుందన్నారు. గుడివాడ మున్సిపాలిటీకే రూ.1కోటి మేర ఆదాయం పెరిగే అవకాశముందన్నారు. ప్రతి వ్యాపారి ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గడువు ముగిసిన దుకాణాలను వెంటనే లీజులకు ఇచ్చేలా చూడాలన్నారు. నీటి సరఫరా పైపుల లీకులు, బ్లాక్ స్పాట్‌లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రజలే ప్రమాదముందని, ప్రజారోగ్యం విషయంలో అలసత్వం వద్దని హెచ్చరించారు. సమావేశంలో మచిలీపట్నం నగరపాలక కమిషనర్ సీహెచ్ బాపిరాజు, తిరువూరు, నూజివీడు, పెడన, కొండపల్లి, ఉయ్యూరు, జగ్గయ్యపేట, నందిగామ, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.



రోగి వాణితో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి వైద్యబృందం

విజయవంతంగా కేన్సర్ రోగికి శస్త్రచికిత్స

» ప్రభుత్వాసుపత్రి వైద్యుల ఘనత

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు రోగి రొమ్ము కేన్సర్ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తిచేశారు. రాజుపేటకు చెందిన వ్యవసాయ కూలి వెంకటేశ్వరరావు భార్య కె.వాణి రొమ్ముకేన్సర్‌తో బాధపడుతూ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షల అనంతరం రెండో దశలో ఉన్నట్టు తేలింది. ఆసుపత్రిలో అధునాతన పరికరాలతో వైద్యబృందం ఆగస్టు 30న మూడున్నర గంటలపాటు క్లిష్టమైన శస్త్రచికిత్సను చేశారు. రోగిని మంగళవారం డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా చికిత్స వివరాలను సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత మీడియాకు వివరించారు. రోగికి ఎడమవైపు రొమ్ములో స్టేజ్-2లో ఉన్న కేన్సర్ కణితిని టీచింగ్ జనరల్ ఆసుపత్రి వైద్యబృందం తొలగించారు. డాక్టర్ ఆశాలత మాట్లాడుతూ, స్టేజ్-2లో ఉండటం వల్ల చికిత్స చేశామని, 3, 4 స్టేజ్‌లో ఉంటే ఆపరేషన్‌కు వీలుకాదన్నారు. వైద్యులను జిల్లా కలెక్టర్ బాలాజీ అభినందించారు.

వలసవెళ్లిన పిల్లలకు సీజన్ హాస్టళ్లు

» 12 లోగా దరఖాస్తులకు ఆహ్వానం

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాజిల్లాలో తొమ్మిది మండలాల్లో కూలిపనులకు తల్లిదండ్రులతో వెళ్లిన పిల్లలకు భోజనం, చదువు చెప్పేందుకు 43 హాస్టళ్లు మంజూరు అయ్యాయని, వీటి నిర్వహణకు స్వచ్ఛంద సేవా సంస్థల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నట్టు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ఆర్.కుముదినిసింగ్ తెలిపారు. మంగళవారం ఏపీసీ తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సీజనల్ హాస్టళ్లను గిరిజన సంక్షేమ శాఖ, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, స్వయం సహాయక సంఘాలు, రిజిస్టర్ కాబడిన స్వచ్ఛంద సేవా సంస్థల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. స్వయంసహాయక సంఘాలు ప్రాజెక్టు డైరెక్టర్ నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. అనుబంధశాఖల వారు రాతపూర్వకంగా మెయిల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మూడేళ్ల అనుభవం గల స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఆడిట్ కాపీలు, బైలా, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఐడీలతో తమ ప్రతిపాదనలను ఈనెల 12లోగా సమగ్రశిక్ష కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు ఏఎల్ఎస్ కో-ఆర్డినేటర్ 8106653305 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చన్నారు.

వీఆర్వోలపై పని ఒత్తిడి తగ్గించండి

» వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రరాజు

గాంధీనగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రవ్యాప్తంగా వీఆర్వోలు తీవ్ర పని ఒత్తిడి గురవుతున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీహెచ్ రవీంద్రరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మిని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం కలిసిన ఆయన వీఆర్వోల సమస్యలను ఆమెకు వివరించారు. సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్లు, హౌస్ సైట్లు, ఎంక్వైరీలు, రేషన్‌కార్డుల పంపిణీ, రీసర్వే, పీజీఆర్ఎస్, ఇతర రెవెన్యూ విధుల విషయంలో వీఆర్వోలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రేడ్-2 వీఆర్వోలు ప్రమోషన్లలో ఎదుర్కొంటున్న సమస్యలు, సర్వే పరీక్ష, సీపీటీ పాస్ అయిన వారి రెగ్యులరైజేషన్ గురించి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో పెడుతున్న ఇబ్బందులను ఆమెకు వివరించారు. సర్వే ట్రైనింగ్ కానివారికి 15 రోజుల ట్రైనింగ్ ఇచ్చి వెంటనే సర్వే ఎగ్జామ్ నిర్వహించాలన్నారు. సర్వే ఎగ్జామ్‌లో ఫెయిల్ అయిన వారికి సప్లిమెంటరీ ఎగ్జామ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జయలక్ష్మి వెంటనే 15 రోజులు సర్వే ట్రైనింగ్ చేపట్టి, పరీక్షలు కూడా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలిచ్చారని రవీంద్రరాజు పేర్కొన్నారు. సచివాలయంలో కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిరియాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్ పదవిపై ఆచంట సునీత అసంతృప్తి!

» తిరస్కరిస్తున్నట్టు సోషల్ మీడియాలో ట్రోలింగ్

జగ్గయ్యపేట : రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించటంపై రాష్ట్ర తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార సంస్థ అధ్యక్షురాలు ఆచంట సునీత అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఫేస్‌బుక్‌లో ఘాటుగా స్పందించారు. 'చంద్రబాబును దేవుడిగా భావించి పార్టీకి పనిచేశా.. ఉమ్మడి కృష్ణా తెలుగు మహిళ అధ్యక్షురాలిగా, 2022 నుంచి పార్టీ అనుబంధ విభాగం అంగన్వాడీ, డ్వాక్రా సాధికార సమితి అధ్యక్షురాలిగా ఉన్నా.. ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు.. ఇచ్చిన పదవిని తిరస్కరిస్తున్నా.. ఇకపై కార్యకర్తగా కొనసాగుతా' అని పోస్టు చేశారు. ఇది సోషల్ మీడియాలో అవడంతో పార్టీ అధిష్టానం ఫోన్‌లో ఆమెను సంప్రదించగా.. ఏదేని కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఆశించానని, డైరెక్టర్‌గా నియమించటం ఇబ్బందిగా ఉందని వివరించారు. త్వరలోనే సమిుచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు సునీత తెలిపారు.

బూడిద ఉద్యమం ఉధృతం

» కాంట్రాక్టును రద్దు చేసి ఉచితంగా ఇవ్వాలి

» పోస్టర్, కరపత్రాల విడుదల

» టిప్పర్, లారీ ఓనర్స్ సొసైటీ ఆందోళన

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బూడిద ఉద్యమం ఉధృతమవుతోంది. బూడిదను ఉచితంగా సరఫరా చేయాలని.. ఇచ్చిన కాంట్రాక్టు రద్దు చేయాలని లోకల్ టిప్పర్, లారీ యజమానుల సొసైటీ ఉద్యమ బాటపట్టింది. బూడిదను ఎన్టీటీపీఎస్ అధికారులు విక్రయించడం ద్వారా లోకల్ ట్రాన్స్‌పోర్టర్ల పొట్టకొడుతున్నారని ధ్వజమెత్తారు. బూడిద చెరువులోని బూడిదను విక్రయించే కాంట్రాక్టును రద్దుచేసి ఏడు గ్రామాల్లో ఉన్న స్థానిక టిప్పర్, లారీ ఓనర్స్‌కు ఎప్పటిలానే ఉచితంగా సరఫరా చేసే వరకు పోరాటం ఆగదని డాక్టర్ ఎన్టీటీపీఎస్ టిప్పర్, లారీ ఓనర్స్ సొసైటీ నేతలు, సభ్యులు స్పష్టం చేశారు. మంగళవారం పశ్చిమ ఇబ్రహీంపట్నంలో కొండపల్లి ఖిల్లా ఘాట్‌రోడ్డులో ఉన్న యూనియన్ కార్యాలయ ఆవరణలో గోడ పత్రికలు, కరపత్రాలను విడుదలచేసి నిరసన తెలిపారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ, ఎన్టీటీపీఎస్ అధికారులు ఉచిత బూడిదపై స్పష్టత ఇవ్వడం లేదని అందుకే సంస్థ చేస్తున్న కుయుక్తులను నేరుగా ఎన్టీటీపీఎస్ కాలుష్య ప్రభావిత ప్రాంత ఏడు గ్రామాల ప్రజలకు తెలియజేసేందుకు ఇంటింటికి కరపత్రాలను పంచుతామని, ప్రధాన సెంటర్లలో పోస్టర్లు అంటిస్తామన్నారు. గత 40 ఏళ్లగా ఎన్టీటీపీఎస్ బూడిద చెరువులో బూడిదను ఉచితంగా ఇచ్చి ఇప్పుడు వారి స్వలాభం కోసం టన్ను రూ.3లకు అమ్ముకుంటే టెండర్ దక్కించుకున్న సంస్థ టన్ను రూ.150లకు మాకు అమ్మి మా పొట్ట కొట్టేందుకు సిద్ధమైందన్నారు. ఒకవైపు డీజిల్ ధరలు పెరిగి కిరాయిలు లేక అల్లాడుతుంటే టన్ను బూడిద రూ.150లకు కొనుగోలు చేస్తే మాకేం మిగులుతుందని ప్రశ్నించారు. ఉచిత బూడిదపై ఆధార పడి 400 వాహనాలు 1,000 కుటుంబాలు ఉన్నాయన్నారు. ఇప్పుడు వారందర్నీ రోడ్డున పడేసేలా ఎన్టీటీపీఎస్ యాజమాన్యం నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. ఉచిత బూడిద ఇవ్వకుంటే ఆత్మహత్యలే శరణ్యమని వాపోయారు. లారీలు కొనుగోలు చేసుకోండి ఉచితంగా బూడిద ఇస్తామని చెబితేనే అప్పుచేసి లారీలు కొనుగోలు చేసుకున్నామన్నారు. ఇప్పుడు మాట తప్పి మా బతుకులు నాశనం చేస్తూ స్వలాభం కోసం ఎన్టీటీపీఎస్ యాజమాన్యం తప్పుడు నిర్ణయాలు తీసుకుందని మండిపడ్డారు. తక్షణం కాంట్రాక్టు రద్దు చేసి ఎప్పటిలానే బూడిదను స్థానిక లారీలకు, టిప్పర్లకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.



పోస్టర్ విడుదల చేస్తున్న ఎన్టీటీపీఎస్ టిప్పర్, లారీ ఓనర్స్ సొసైటీ నేతలు, సభ్యులు

ఆత్మహత్యలే శరణ్యం

- కోయ వెంకట్రావ్ (సొసైటీ అధ్యక్షుడు)



ఉచిత బూడిద ఇవ్వకుంటే స్థానిక టిప్పర్, లారీ ఓనర్స్ సొసైటీలో చాలామంది ఆత్మహత్యలు చేసుకునేందుకునేందుకు సిద్ధం. ఎన్టీటీపీఎస్ యాజమాన్యం నిరంకుశ వైఖరిని పొల్యూషన్ ప్రభావిత గ్రామాల్లో ఎండగడతాం. అమరావతి ఉద్యమం మాదిరిగా మా ఉద్యమం కొనసాగిస్తాం. మాకు ప్రజాదరణ పెరుగుతోంది. టెండర్ రద్దయ్యే వరకు ఉద్యమం ఆపేది లేదు.

- నమ్మించి మోసం చేశారు

కొండిశెట్టి నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి



ఎన్టీటీపీఎస్ యాజమాన్యం నమ్మించి మోసం చేసింది. 30 నుంచి 40 ఏళ్ల నుంచి ఫ్లైయాష్‌ను మాకు ఉచితంగా ఇచ్చి ఇప్పుడు డబ్బులకు కొనుగోలు చేసుకోమనడం ఎంత వరకు న్యాయం. వెంటనే కాంట్రాక్టు రద్దు చేయాలి. ఏడు గ్రామాల ప్రజలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం.

వైసీపీ అన్నదాత పోరు పాక్షికం!

» ఆర్డీవో కార్యాలయాల వద్ద ఆందోళన

» ర్యాలీలకు అనుమతించని పోలీసులు.. స్వల్ప తోపులాట



మచిలీపట్నం, నందిగామలో అన్నదాత పోరు ర్యాలీలో వైసీపీ శ్రేణులు

నందిగావు/ఇబ్రహీంపట్నం/మచిలీపట్నంటౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియా సరఫరాలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసీపీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. మంగళవారం ఉమ్మడి కృష్ణా జిల్లాలో వైసీపీ రైతు పోరుబాట కార్యక్రమం జరిగింది. ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ ఆర్డీవో కార్యాలయం, కృష్ణాజిల్లాలో మచిలీపట్నం ధర్నాచౌక్, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవో కార్యాలయాల పరిధిలో ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో రైతు పోరుబాటకు అనుమతి లేక పోవడంతో పోలీసులు పట్టణంలో అడుగడుగునా బారికేడ్లు పెట్టారు. ఉదయం పది గంటల సమయంలో వైసీపీ నేతలు దేవినేని అవినాశ్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మొండితోక జగన్మోహనరావు, మల్లాది విష్ణు, జగ్గయ్యపేట ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావు, ఇంటూరి రాజగోపాల్(చిన్నా) తదితరుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ర్యాలీగా తరలివచ్చారు. పోలీసులు అడ్డుకున్నా నెట్టుకొని గాంధీ సెంటర్‌కు చేరుకున్నారు. ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌కు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి ఆందోళన చేశారు.

అరెస్టు భయం.. నందిగామ వెళ్లని జోగి



నందిగామలో అన్నదాత పోరుబాటకు మాజీమంత్రి జోగి రమేశ్ వెళ్లే సాహసం చేయలేదు. పోరుబాటకు అనుమతి లేదని రోడ్డెక్కితే అరెస్టు చేస్తామని ఇబ్రహీంపట్నం సీఐ ఎ.చంద్రశేఖర్ హెచ్చరికతో జోగి రింగ్‌లో గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి వెనుతిరిగారు. ఈ క్రమంలో ఒక్క కారు కూడా నందిగామ వైపు వెళ్లలేదు. అనంతరం మీడియా ముందు ఇక రెచ్చిపోయాడు జోగి. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై దూషణపర్వానికి దిగాడు.

కృష్ణా జిల్లాలో పోలీసుల ఆంక్షలను పట్టించుకోక బారికేడ్లు తోసేసి వైసీపీ నేతలు రోడ్లపైకి వచ్చారు. ర్యాలీ అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల ఇన్‌చార్జిలు పేర్ని కిట్టు, ఉప్పాల రాము తదితరులు పాల్గొన్నారు. ఉయ్యూరు ఆర్డీవో కార్యాలయం వద్ద వైసీపీ జిల్లా అధ్యక్షుడు పేర్నినాని, పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, పెనమలూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి దేవభక్తుని చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. గుడివాడ ఆర్డీవో కార్యాలయంవద్ద దుక్కిపాటి శశిభూషణ్, గన్నవరం, గుడివాడ జడ్పీటీసీ సభ్యులు ఎలిజబెత్‌రాణి తదితరులు పాల్గొన్నారు. ఆర్డీవోలకు వినతిపత్రాలు అందజేశారు.

యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

» కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధరరావు

మచిలీపట్నం క్రైమ్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు సూచించారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించాలని ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 3,180 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. పది రోజుల్లో మరో 8,000 మెట్రిక్ టన్నుల వరకు సరఫరా చేస్తారన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి అవసరాలకు తగినట్టు టోకెన్ విధానం ద్వారా సరఫరా కొనసాగుతుందని తెలిపారు. యూరియాను నిల్వచేసినా, అక్రమ రవాణాకు పాల్పడినా, సామాజిక మాధ్యమాల్లో అవాస్తవాలు ప్రచారం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమాలు గుర్తిస్తే సమాచారాన్ని స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు.

35 సెక్టార్లుగా..

(5వ పేజీ తరువాయి)

నుంచి ఇంద్రకీలాద్రి, దాని చుట్టుపక్కల ప్రదేశాలను 35 సెక్టార్లుగా విభజించారు. ఒక్కో సెక్టార్‌లో ఐదారుగురు అధికారులు, సిబ్బందిని నియమిస్తారు.

ఇదీ కమిషనరేట్ స్వరూపం

ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో అధికారుల నుంచి సిబ్బంది వరకు మొత్తం 3,635 మంది ఉన్నారు. వీరిలో కొంత మందిని శరన్నవరాత్రి ఉత్సవాలకు ఉపయోగించాలని నిర్ణయించారు. మిగిలిన వారిని నగరంతోపాటు జిల్లాలో బందోబస్తుకు నియమించాలని భావిస్తున్నారు. కమిషనరేట్ పరిధిలో ఒక ఐజీ, ఆరుగురు డీసీపీలు, 14 మంది డీఎస్పీలు, ముగ్గురు ఏడీసీపీలు, ఒక ఏఆర్ ఏడీసీపీ, 56 మంది ఏఆర్ ఎస్ఐలు, 29 మంది ఏఆర్ ఏఎస్ఐలు, 29 మహిళా ఏఎస్ఐలు, 111 మంది ఏఎస్ఐలు, ఒక కమాండెంట్, ఇద్దరు ఏఆర్ ఏసీపీలు, 431 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 248 మంది ఏఆర్ హెడ్‌కానిస్టేబుళ్లు, 13 మంది ఏఆర్ మహిళా హెడ్‌కానిస్టేబుళ్లు, 33 మంది మహిళా హెడ్‌కానిస్టేబుళ్లు, 738 మంది హోంగార్డులు, 121 మంది మహిళా హోంగార్డులు, 55 మంది ఇన్‌స్పెక్టర్లు, 817 మంది కానిస్టేబుళ్లు, 503 మంది ఏఆర్ పీసీలు, 54 మంది ఏఆర్ మహిళా పీసీలు, 196 మంది మహిళా పీసీలు, తొమ్మిది మంది ఏఆర్ ఆర్ఐలు, 37 మంది ఏఆర్ ఆర్ఎస్ఐలు, ఐదుగురు ఏఆర్ మహిళా ఆర్ఎస్ఐలు, 110 మంది ఎస్ఐలు, 42 మంది మహిళా ఎస్ఐలు ఉన్నారు. వాళ్లంతా కలిసి మొత్తం 3,635 మంది వరకు ఉన్నారు. ఇందులో కొంతమందిని జిల్లా, విజయవాడ నగరానికి వదిలిపెట్టి మిగిలిన వారిని శరన్నవరాత్రుల బందోబస్తుకు వినియోగించాలని భావిస్తున్నారు. వారు కాకుండా ఉత్తరాంధ్ర, కృష్ణా, ఉభయగోదావరి జిల్లాల నుంచి సిబ్బందిని బందోబస్తుకు పిలిపిస్తున్నారు.

త్వరలో మచిలీపట్నం-రేపల్లె రైల్వేలైన్ నిర్మాణం

(5వ పేజీ తరువాయి)

పూర్తవుతుందని, ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు సరుకుల ఎగుమతులు, దిగుమ తులు తక్కువ ఖర్చుతో చేసే వెసులుబాటు లభిస్తుందని తెలిపారు. నరసాపురం- మచిలీపట్నం- రేపల్లె-నిజాంపట్నం-బాపట్లను కలుపుతూ కోస్టల్ రైల్వే కారిడార్‌ను ఏర్పాటు చేసేందుకు డీపీఆర్‌ను తయారు చేసి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని రామవరప్పాడు, గూడవల్లి, తెన్నేరు, పెడన, మచిలీపట్నం, మచిలీపట్నం పోర్టు, మెడికల్ కళాశాల, గుడివాడ తదితర ప్రాంతాలలో రైల్వే ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని ఆయన ప్రతిపాదన చేశారు. తిరుపతి-మచిలీపట్నం మధ్య మచిలీపట్నం నుంచి ప్రతిరోజు రైలును నడిపేలా అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రతిపాదనలన్నింటికీ రైల్వేబోర్డు అధికారులు అంగీకారం తెలిపినట్టు ఎంపీ బాలశౌరి వివరించారు.



బీఆర్‌టీఎస్ రోడ్డులో ఆటోల భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆటో, క్యాబ్ కార్మికులు

ఆటో, క్యాబ్ కార్మికులను ఆదుకోండి

» విజయవాడలో ఆటోలతో భారీ ర్యాలీ

సత్యనారాయణపురం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా పూర్తిగా నష్టపోయిన ఆటో, క్యాబ్ కార్మికులకు వాహనమిత్ర పథకం ద్వారా సంవత్సరానికి రూ.25 వేలు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డున పడిన ఆటో, క్యాబ్ కుటుంబాలను ఆదుకోవాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో విజయవాడలోని బీఆర్‌టీఎస్ రోడ్డు వద్ద మంగళవారం వందలాది ఆటో, క్యాబ్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల సుమారు 10 లక్షల మంది ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతిన్నదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. సిటీ ఆటోవర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు మాట్లాడుతూ, ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటోల కొనుగోలుకు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రూ.4 లక్షల రుణాలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ రేట్లు తగ్గించాలని, జీవో నెం 21 రద్దు చేయాలన్నారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 18న అన్ని మోటార్ కార్మిక సంఘాలతో 'చలో విజయవాడ' నిర్వహించి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర నాయకులు బి.రూబెన్, ఎం.హనుమంతరావు, ఎస్‌డీ కరీముల్లా, ఎస్‌కే దుర్గావలి, డి.కోటయ్య, ఎన్.నాగేశ్వరరావు, పి.చిన్నా, రాఘవ, తిరుపతయ్య, ఉప్పు ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా రేషన్ పంపిణీ

» దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్దకే సరుకులు

» జాయింట్ కలెక్టర్ ఇలక్కియ



వృద్ధురాలికి రేషన్‌కార్డును అందజేస్తున్న జేసీ ఇలక్కియ

వన్‌టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని, దివ్యాంగులు, 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. మంగళవారం జేసీ గొల్లపూడిలోని 50వ నెంబర్ రేషన్ దుకాణాన్ని పరిశీలించి దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు, వృద్ధులకు ఇంటివద్దనే నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులను కార్డుదారులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో 957 రేషన్ షాపుల ద్వారా 5,90,243 కార్డుదారులకు 8వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన 57,690 మంది కార్డుదారులను గుర్తించి వారికి ఇంటి వద్దనే సరుకులను అందజేసే ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని అన్ని రేషన్‌షాపుల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి దానిపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తున్నామని, మొబైల్ ఫోన్ ద్వారా దీనిని స్కాన్ చేసి రేషన్ సరఫరాపై కార్డుదారులు తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చన్నారు. డీలర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో డీఎస్వో ఎ.పాపారావు, ఏఎస్వో చల్లా లక్ష్మీనారాయణ రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, పౌరసరఫరాల సిబ్బంది పాల్గొన్నారు.

అవనిగడ్డలో నామినేటెడ్ పదవుల రచ్చ!

(5వ పేజీ తరువాయి)

మూడు డైరెక్టర్ పదవులు కేవలం చల్లపల్లి మండలానికే కేటాయించటంతో పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఉన్న కార్యకర్తలు, నేతలు వైసీపీ అరాచకాలపై పెద్ద ఎత్తున పోరాటం జరిపారని, కానీ పదవుల భర్తీ వ్యవహారానికి వచ్చేసరికి కేవలం ఒక్క మండలానికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వటం ఎంత వరకు సబబు అని పార్టీ నేతలు జిల్లా, రాష్ట్ర నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. జిల్లా నాయకత్వం నియోజకవర్గ పార్టీలో నెలకొన్న అసంతృప్తిని చల్లార్చటంలో విఫలం కావటంతో ఆరు మండలాలకు చెందిన పలువురు నేతలు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయానికి వెళ్లి తమ నిరసన తెలియజేశారు. పోరాటాలు చేయాల్సిన సమయంలో తాము ముందున్నామని, కానీ పదవుల భర్తీ దగ్గరకు వచ్చే సరికి స్థానికంగా ఉన్న కొందరిని ప్రసన్నం చేసుకుంటేనే గానీ పదవులు దక్కని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. టీడీపీ నేతలతో పాటు కూటమిలోని మిత్రపక్ష నేతలను కూడా ప్రసన్నం చేసుకున్న వారికి మాత్రమే పదవులు ఇస్తున్నారని మండిపడ్డారు. జనసేన పార్టీ వారు చెప్పిన వారికే పదవులు ఇచ్చేటట్లైతే నియోజకవర్గ ఇన్‌చార్జి పదవీ కూడా ఆ పార్టీవారికే ఇవ్వాలని చెప్పి తిరిగి వచ్చారు. కాగా, స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న బుద్ధప్రసాద్ చెప్పిన వారికే పదవులు వస్తున్నాయని తెలుగుదేశం నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గడిచిన రెండు, మూడు రోజులుగా సామాజిక మాధ్యమాల్లో తమ అసంతృప్తిని వెళ్లగక్కడం గమనార్హం.

అధికారంలోకి వచ్చినా రక్షణ లేదు

ఐదేళ్ల వైసీపీ హయాంలో ఇబ్బందులు ఎదుర్కొన్న తమకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా రక్షణ ఉండటం లేదని తెలుగుదేశం నేతలు వాపోతున్నారు. నాలుగు రోజుల క్రితం మోపిదేవి మండలానికి చెందిన ఓ టీడీపీ నేతపై వైసీపీకి చెందిన వ్యక్తులు దాడి చేశారు. గాయపడిన వారికి పోలీసులు అండగా నిలవకుండా, దాడి చేసిన వారికే వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తూ టీడీపీ నేతలు ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. మోపిదేవి మండలంలోనే గడిచిన సంవత్సరకాలంలో ఇలాంటి ఘటనలు రెండు మూడు నమోదైనప్పటికీ చర్యలు శూన్యమని మోపిదేవి పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన తెలియజేశారు. పోలీసుల వ్యవహార శైలిపై జిల్లా ఎస్పీ, ఇన్‌చార్జి మంత్రి, జిల్లా పార్టీ నాయకత్వానికి ఫిర్యాదు చేసినా ఫలితంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ పోలీస్‌స్టేషన్లలో వైసీపీ వారి హవానే నడుస్తోందని ఆరోపిస్తున్నారు. అధిష్టానం వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పార్టీ పూర్తిగా దెబ్బతింటుందని పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

హార్బర్ అవస్థలు!

(5వ పేజీ తరువాయి)

అనే వ్యక్తికి చెందిన బోటు ముఖద్వారం వద్ద చిక్కుకుపోయి అలల తాకిడికి ధ్వంసమైంది. రూ.40 లక్షల వరకు నష్టం వాటిల్లింది. రెండు రోజుల వ్యవధిలో మరో బోటు చిక్కుకుపోవడంతో అతి కష్టం మీద బయటకు తెచ్చారు. సముద్ర ముఖద్వారం వద్ద పూడికతీత సక్రమంగా చేయకపోవడంతో బోట్లు చిక్కుకుపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని బోటు యజమానులంతా మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి కాంట్రాక్టర్‌ను పిలిపించి మాట్లాడినా సముద్ర ముఖద్వారం వద్ద పూడికతీత పనులు చేసేందుకు రేపు, మాపు అంటూ సాచివేత ధోరణిని ప్రదర్శిస్తున్నారు.

బ్రేక్ వాటర్ నిర్మాణ పనుల్లోనూ నిర్లక్ష్యం

గిలకలదిండి హార్బర్‌లో బోట్లు నిలిపే కొత్త ప్లాట్‌ఫాం నుంచి సముద్ర ముఖద్వారం వరకు ఉన్న కాల్వను 2.50 కిలోమీటర్ల దూరం, 80 మీటర్ల వెడల్పుతో, 3.50 మీటర్లలోతున పూడికతీత పనులు చేయాలి. ప్రధాన కాల్వ సముద్రంలో కలిసే ప్రాంతం నుంచి అర కిలో మీటరు దూరం వరకు సముద్రంలో కూడా పూడికతీయాలి. సముద్ర ముఖద్వారం వద్ద నుంచి దక్షిణం వైపున 1.50 కిలోమీటర్లు, ఉత్తరం వైపున 1.20 కిలోమీటర్ల మేర బ్రేక్ వాటర్ల నిర్మాణం చేయాలి. ఈ బ్రేక్ వాటర్ నిర్మాణ పనులు ఇరువైపులా పూర్తి స్థాయిలో చేయలేదు. ఈ రెండు బ్రేక్ వాటర్ల మధ్య 80 మీటర్ల వెడల్పున 3.50 మీటర్ల లోతున పూడికతీస్తే సముద్రపు ఆటు పోట్లతో నిమిత్తం లేకుండా కనీసంగా 40 ఏళ్ల పాటు ఏ సమయంలోనైనా బోట్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఉండకుండా ఉండేలా పనులకు రూపకల్పన చేశారు. కానీ బ్రేక్ వాటర్లు, పూడికతీత పనులు సక్రమంగా చేయకపోవడంతో ఏడాది కాలానికే ముఖద్వారం పూడుకుపోయి బోట్లు ఇసుక మేటల వద్ద చిక్కుకుపోతున్నాయి. సముద్రంలో ఇరువైపులా నిర్మాణం చేసే బ్రేక్‌వాటర్ల కోసం 4.50 లక్షల టన్నుల పెద్ద, పెద్ద కొండరాళ్లను వాడాల్సి ఉంది. జి.కొండూరు నుంచి కొండరాళ్లను తెచ్చి ఈ బ్రేక్ వాటర్ నిర్మాణ పనులను కొంతమేర చేశారు. బ్రేక్ వాటర్లను మరింత బలోపేతం చేసేందుకు ఐఐటీ నిపుణులు పరిశీలించి నివేదిక ఇచ్చాక, తదుపరి పనులు చేయాలి. నీటి ఒరవడి కారణంగా, సముద్రపు ఇసుక కాల్వలోకి చొచ్చుకురాకుండా ఉండేందుకు కొండరాళ్లతో పాటు, ప్రత్యేకంగా సిమెంటుతో తయారు చేసిన టెట్రాప్యాడ్లను వేయాల్సి ఉంది. ఈ టెట్రాప్యాడ్లలో రెండు రకాలున్నాయి. ఒకరకం రెండు టన్నుల బరువు, మరొకటి నాలుగు టన్నుల బరువు ఉన్నవి తయారు చేయాలి. వీటి తయారీని కూడా నిలిపివేశారు.

భవనాల నిర్మాణం ఎప్పటికి పూర్తయ్యేనో?

గిలకలదిండి హార్బర్ వద్ద చేపల ఆక్షన్‌హాలు, ట్యూనాఫిష్ ప్యాకింగ్, వలలు మరమ్మతు చేసుకునేందుకు, సామగ్రి భద్రపరచుకునేందుకు, బోట్ల మరమ్మతుల కోసం గ్యారేజీ, కోల్డ్ స్టోరేజీ, ఐస్ ప్లాంట్‌లు తదితర భవనాలను నిర్మించాలి. కానీ ఈ పనులు కూడా అంతంత మాత్రంగానే చేస్తున్నారు. ఇక్కడ అరకొరగా జరుగుతున్న పనుల తీరును చూస్తే మరో సంవత్సరానికి కూడా ఈ పనులు పూర్తయ్యే పరిస్థితి కానరావడం లేదని స్థానిక మత్స్యకారులు, బోటు యజమానులు అంటున్నారు. గిలకలదిండి హార్బర్ నుంచి 90కిపైగా సోనాబోట్లు, 700లకుపైగా ఫైబర్ బోట్లు చేపల వేటను కొనసాగిస్తున్నాయి. ఇక్కడ నుంచి నెలకు సరాసరిన 23,500 టన్నులకు పైగా చేపలు, రొయ్యలు ఇతర రాష్ట్రాలకు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్న హార్బర్ పనులు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	256
చికెన్ స్కిన్‌లెస్	266
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ. 545	

పేదరిక నిర్మూలన దిశగా గ్రామాభివృద్ధి సాగాలి

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): పూర్తిస్థాయి సౌకర్యాలతో పాటు పేదరిక నిర్మూలన, పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా గ్రామాభివృద్ధి పథకాలు అమలు చేయాలని బాపులపాడు ఎంపీడీవో కె. జోగేశ్వరరావు తెలిపారు. మంగళవారం బాపులపాడు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక 2.0 వెర్షన్‌పై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అన్ని శాఖల అధికారులకు ఒక రోజు శిక్షణా తరగతిని ఎంపీపీ వై.నగేష్ అధ్యక్షతన ఎంపీడీవో జోగేశ్వరరావు తరగతిని నిర్వహించారు. పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ పొందిన ఈవోపీఆర్డీ లక్ష్మయ్య, అంపాపురం, ఓగిరాల పంచాయతీ కార్యదర్శులు భాస్కర్, రాజు, కొత్తపల్లి డీపీ రవిలు గ్రామ పంచాయతీల అభివృద్ధి, వాటి ఆర్థిక విధానాలపై అవగాహన కల్పించారు.

తాడిగడప రోడ్లకు మహర్దశ

- నాలుగేళ్లలో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం
- పోరంకిలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్



పోరంకిలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వచ్చే నాలుగేళ్లలో తాడిగడప మునిసిపాలిటీలో రోడ్లకు మహర్దశ పట్టనుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పోరంకిలో రూ. 32లక్షల సాధారణ నిధులతో ఆంధ్ర హోమ్‌ఫుడ్స్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మునిసిపాలిటీ ఏర్పడిన తర్వాత గత పాలకులు ప్రజలను పన్నుల పేరిట దోచుకున్నారే తప్ప కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. కనీసం దశలవారీగా అభివృద్ధి ప్రణాళికలు కూడా సిద్ధం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మునిసిపాలిటీలో ప్రజలకు కావాల్సిన కనీస సదుపాయాలను ఏర్పాటు చేసే పనిలో ఉన్నామని, అభివృద్ధికి ఖచ్చితంగా కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు అనుమోలు ప్రభాకరరావు, తుమ్మలపల్లి హరికృష్ణ, కుర్రా నరేంద్ర, శొంఠి శివరాంప్రసాద్, సంగెపు రంగారావు, యేకుల విజయేంద్ర, తాతపూడి గణేష్, దండమూడి సాయిసుధ, శుభశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన దిగుబడుల ఎగుమతితో అధిక లాభాలు

పండ్ల రైతుల అవగాహన సదస్సులో అపెడా రీజనల్ మేనేజర్ అశోక్‌కుమార్



పండ్ల ఎగుమతిపై అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి జె. జ్యోతి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రసాయనాలు లేని నాణ్యమైన కూరగాయలు, పండ్ల దిగుబడులను ఎగుమతి చేయడం ద్వారా రైతులు అధికలాభాలు ఆర్జించ వచ్చని అపెడా రీజనల్ బిజినెస్ డవలప్‌మెంట్ మేనేజర్ బి.అశోక్ కుమార్ సూచించారు. మల్లవల్లి ఏపీఐఐసీలోని సూక్ష్మగామా ఇంటాగ్రేటెడ్ ప్యాక్ హౌస్ ఫ్యాక్టరీలో మంగళవారం అపెడా(అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ), ఉద్యానవనశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని అపెడా ద్వారా అంతర్జాతీయంగా ఆహార ఉత్పత్తులను, పండ్లు, కూరగాయలు ఎగుమతిని ప్రోత్సహించడం జరుగుతున్నదని అశోక్‌కుమార్ అన్నారు. నాణ్యమైన పండ్లు తదితర ఫుడ్ ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా రైతులకు లాభాలను అందించేందుకు అపెడా సహకారం అందిస్తోందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతన వ్యవసాయ సాంకేతిక పరికరాలను తక్కువ ధర(సబ్సిడీపై) సమకూర్చుకోవచ్చని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి జె.జ్యోతి సూచించారు. మామిడిలో ప్రస్తుతం కొమ్మ కత్తిరింపు లాంటి సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా చీడపీడలు నివారించడానికి వీలవుతుందని మామిడి పరిశోధన సంస్థ, నూజివీడు సీనియర్ శాస్త్రవేత్త బి.కనక మహాలక్ష్మి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వో జోసఫ్, హరిశ్చంద్, సూక్ష్మగామా సీఈఓ వివేక్, ఎగుమతిదారులు, బాపులపాడు మండలంలోని మల్లవల్లి, రేమల్లె, కొత్తపల్లి, తదితరగ్రామాల రైతులతో పాటు నూజివీడు మండలంలోని మీర్జాపురం, గొల్లపల్లి, తదితర గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు

బాపులపాడు మార్కెట్ యార్డుకు
పూర్వవైభవం తెస్తా: చైర్మన్ గూడవల్లి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రైతులకు మౌలికసదుపాయాలు కల్పిస్తూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సహకారంతో బాపులపాడు మార్కెట్‌యార్డుకు పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని చైర్మన్ గూడవల్లి నరసింహారావు అన్నారు. బాపులపాడు మార్కెట్ యార్డులో మంగళ వారం డైరెక్టర్లు, అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కూరగాయలు తీసువచ్చిన రైతులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ విభాగ డీఈ వీఎస్ఆర్‌కే ప్రసాద్, అనిల్, సెక్రటరీ కిషో ర్, డైరెక్టర్లు గార్లపాటి రాజేశ్వరరావు, కానూరి శేషుమాధవి, మున్నం గి శేషగిరిరావు, ఆర్నేపల్లి రామలక్ష్మి, గండికోట వరలక్ష్మి, శివలీల మార్కెట్‌యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

కోడింగ్, ప్రోగ్రామింగ్ స్కిల్స్‌పై శిక్షణ

ఉంగుటూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కోడింగ్ అండ్ ప్రోగ్రామింగ్ స్కిల్స్, ఎథికల్ హ్యాకింగ్ అండ్ సెక్యూరిటీ టెస్టింగ్‌పై పట్టుసాధించిన విద్యార్థులకు పారిశ్రామిక, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విస్తృతమైన అవకాశాలున్నాయని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏపీకి చెందిన రిసోర్స్ పర్సన్లు ఎస్.సత్యకృష్ణ, ఈ. భాస్కర్ సంతోష్‌లు అన్నారు. మండలంలోని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ, ఏఐ విభాగం ఆధ్వర్యంలో 3, 4వ సం. విద్యార్థులకు కోడింగ్ అండ్ ప్రోగ్రామింగ్ స్కిల్స్, టెక్ ఆఫ్ ది ఎరా హ్యాండ్స్ ఆన్ టెక్నిక్స్ ఫర్ ఎథికల్ హ్యాకింగ్ అండ్ సెక్యూరిటీ టెస్టింగ్ అనే అంశాలపై మంగళవారం రెండు బ్యాచ్‌లుగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం, ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్‌లు శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థులతోపాటు ఏఐ విభాగం హెడ్ కేపీఎస్‌వీ సత్యశ్రీని అభినందించారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ పిల్లా అనిత

ఎన్ఆర్‌జీఎస్‌లో అర్హులకే పనులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు నిర్వహించే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ హామీ పథకంలో అర్హులకు 100రోజులు పనిదినాలు కల్పించేలా పారదర్శకంగా వ్యవహరించాలని సర్పంచ్ పిల్లా అనిత సూచించారు. వీరవల్లి సచివాలయ ఆవరణలో మంగళవారం ఎన్ఆర్‌జీఎస్, సామాజిక తనిఖీల్లో భాగంగా నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లంక అజయ్‌కుమార్, రైతు నాయకుడు గుండపనేని ఉమా వరప్రసాద్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి మండాది రవీంద్ర, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

శివాలయానికి రూ.10,116 విరాళం

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక బాపులపాడు శ్రీభ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జునస్వామి దేవాలయం అభివృద్ధికి వేలేరు గ్రామానికి చెందిన భక్తుడు దోనవల్లి మురళీ రూ.10,116లు అందించారు. మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ గూడవల్లి చిన్నాకు దాత విరాళం అందజేశారు. దాతను కమిటీ సభ్యులు వీరమాచనేని నాగయ్య తదితరులు అభినందించి స్వామి వారి తీర్థప్రసాదాలు అంజేశారు.



సాయం అందజేస్తున్న మానవత ప్రతినిధులు

పేద విద్యార్థులకు మానవత సాయం

గన్నవరం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పేద విద్యార్థుల అభ్యున్నతికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ముందుంటుందని కన్వీనర్ కర్రా వరప్రసాద్ అన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో మంగళవారం ఇంటర్ సెకండియర్ చదువుతున్న సూరంపల్లికి చెందిన షేక్ షర్మిలకు రూ.5వేలు, శిలారపు వైష్ణవికి రూ.2వేలు, షేక్ రిజ్వానాకు రూ.3వేలు విలువ చేసే నిత్యవసర సరుకులు, సత్యప్రసాద్ మరో 50కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మానవతా సంస్థ పాత్ర కీలకమన్నారు. చైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి, అధ్యక్షుడు వీసం ప్రసా దరావు, కార్యదర్శి వివి కృష్ణమోహన్, వడ్లమూడి వెంకటేశ్వరావు, షేక్ ఆదామ్ వలి, సయ్యద్ లాల్ పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ : మొవ్వ మండలం కూచిపూడిలో నూతనంగా నిర్మిస్తున్న మానవత కార్యాలయం భవన నిర్మాణానికి మానవత రాష్ట్ర అధ్యక్షుడు మారుబోయిన కోటేశ్వరరావు రూ.25వేలు విరాళం అందించారు. మంగళవారం నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని సొంత నిధులు విరాళంగా అందించినట్లు కోటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మానవత జంక్షన్ శాఖ సభ్యులు కోటేశ్వరరావును అభినందించారు.

వైసీపీ నాయకులవి దొంగ ధర్నాలు: కొండా

ఉయ్యూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అధికారంలో ఉండగా రైతులను ఇబ్బందులకు గురిచేసిన వైసీపీ.. కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతూ యూరియా అందించడం లేదని దొంగ ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్ ఎద్దేవా చేశారు. అన్నదాత పోరు పేరుతో మంగళవారం వైసీపీ నాయకులు ఆర్డీవో కార్యాలయాల వద్ద ధర్నాలు చేయడంపై మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆయన వైసీపీ నాయకులను దుయ్యబట్టారు. రైతులకు అవసరమైన యూరియా కేంద్రప్రభుత్వ సహకారంతో వారం రోజుల్లో పంపిణీ చేసేందుకు సీఎం చంద్రబాబు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు. అన్నే ధనరామకోటేశ్వరరావు, కుటుంబరావు, శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్లు పాల్గొన్నారు.



రామకృష్ణ కుటుంబానికి బీమా పరిహారం అందజేస్తున్న జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ

జనసేన అభివృద్ధికి కృషి చేయాలి

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త సైనికులా పనిచేయాల్సిన అవసరం ఎంతైన ఉందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ అన్నారు. కొద్ది నెలల కిందట రోడ్డు ప్రమాదంలో మరణించిన స్థానిక ఇందిరానగర్ కాలనీకి చెందిన తోట రామకృష్ణ కుటుంబానికి జనసేన సభ్యత్వ బీమా పరిహారం కింద రూ.5లక్షలు చెక్కును మంగళవారం బండ్రెడ్డి రామకృష్ణ అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త చలమలశెట్టి రమేష్‌బాబు, వడ్డి శివనాగేశ్వరరావు, కొత్తపల్లి, కాకులపాడు, వడ్డి అశోక్, యజ్జవరపు శ్రీని వాసరావు, ఏఎంసీ డైరక్టర్ శివలీల, పెదపాడు మండల టీడీపీ మహిళా నేత వడ్డి వాసవీ తదితరులు పాల్గొన్నారు.



గండిగుంటలో ప్రచారం చేస్తున్న దండమూడి చౌదరి

వైసీపీ దుష్ప్రచారం నమ్మొద్దు

ఉయ్యూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలు నెరవేర్చుతుంటే వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి అన్నారు. గండిగుంటలో మంగళవారం పర్యటించి మహిళలకు కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు గుండె రాంబాబు, కోటేశ్వరరావు, నరేర్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు చర్యలు

గన్నవరం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ బడుగు బాలమ్మ అన్నారు. మండలంలోని బుద్దవరం పంచాయతీ పరిధిలో పామర్తి నగర్ సెంటర్, రమణమ్మ చెరువు, రాజీవ్ నగర్ కాలనీ, దావాజీగూడెంలో మంగళవారం దోమల నియంత్రణకు మలాథిన్ మందును పిచికారి చేశారు. పాలకేంద్ర అధ్యక్షులు గొంది నరేంద్ర, బొప్పిడి ప్రవీణ్ (దొరబాబు), ధర్మారావు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, రామారావు పాల్గొన్నారు.

కంకిపాడు: మండలంలోని ఉప్పలూరులో దోమల నిర్మూలనకు వైద్యారోగ్య సిబ్బంది చర్యలు చేపట్టారు. పంచాయతీ అధికారుల సహకారంతో పంచాయతీ పరిధిలోని డ్రెయిన్లలో దోమల నియంత్రణకు మలాథిన్ మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాం సోనియా, ఎంపీహెచ్‌ఈవో కృష్ణారావు, లాం సురేష్, హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ రాచమల్ల శ్యామ్ ప్రసాద్, కెనడిబాబు, ఏఎన్ఎం భవానీ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థికసాయం

ఉయ్యూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కృషి, పట్టుదలతో కష్టపడి చదివి ప్రయోజకులై తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని సామాజిక కార్యకర్త పుప్పాల శ్రీకాంత్ అన్నారు. స్థానిక సుందరమ్మపేట వినాయక మండపంలో మంగళవారం ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. మండల కమిటీ సభ్యులు నరేశ్ తదితరులు పాల్గొని శ్రీకాంత్‌ను అభినందించారు.

వయోజన విద్య ద్వారా నిరక్షరాస్యత నిర్మూలన

హనుమాన్‌జంక్షన్‌రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో వయోజన విద్య ద్వారా మాత్రమే నిరక్షరాస్యతను నిర్మూలించవచ్చని కలెక్టర్ డి.కె.బాలాజీ సూచించారు. బొమ్ములూరుకు చెందిన వీవో గుళ్లపల్లి అనంతలక్ష్మి వయోజన విద్య ద్వారా చేసిన సేవలకు అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని మంగళవారం బందరులో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. సర్పంచ్ కాటూరి విజయభాస్కర్, తదితరులు అవార్డు గ్రహీతను అభినందించారు.



ఉపాధ్యాయులు, ఎంపీడీవోను సత్కరిస్తున్న డీవైఈవో రవికుమార్

విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలి

గన్నవరం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు తరగతి గదికి వెళ్లినప్పుడు విద్యార్థులను చూడగానే తమ పిల్లలు వారిలో కనిపించినప్పుడే ఉత్తమ బోధన అందిస్తారని గుడివాడ డీవైఈవో కొండా రవికుమార్ అన్నారు. మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డులు అందుకున్న కె.కుమార్‌బాబు, జ్ఞానేష్, రత్నకుమారి, సరళతో పాటు ఏపీడీగా పదోన్నతి పొందిన ఎంపీడీవో టి.స్వర్ణలతను మంగళవారం స్థానిక విద్య వనరుల కేంద్రంలో జరిగిన హెచ్ఎంల సమావేశంలో ఘనంగా దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించారు. ఎంఈవో-2 ఆర్.కమల, మరీదు వరప్ర సాద్, దేవరపల్లి విద్యాసాగర్, హెచ్ఎంలు జగదీశ్వరరావు, ఎస్.నాగవేణి, తాత శ్రీనివాసరావు, ఆనంద కుమార్, డి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములను ఆన్‌లైన్ చేయాలి

ఉంగుటూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : భూమిలేని నిరుపేదలకు నాలుగున్నర దశాబ్దాల క్రితం ఇచ్చిన అసైన్డ్ భూమిని ఆన్‌లైన్ చేసి పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలంటూ ఎలుకపాడుకు చెందిన లబ్ధిదారులు మంగళవారం ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కౌలురైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవీ లక్ష్మణస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులు కే.సరోజిని, పి.దేవమాత, పి.సుగుణరావు, ఎం.ఇమ్మానుయేలు, ఎం.మరియమ్మ, పి.యాకోబు, సీహెచ్ సుబ్బమ్మ, ఎస్.మణి, వై.మేరీగ్రేస్, ఈ.వజ్రకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలి

ఉంగుటూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు వెలికితీసి ఆరోగ్యకర పోటీస్ఫూర్తిని పెంపొందించడంపై వ్యాయామోపాధ్యాయులు (పీడీలు) దృష్టిసారించాలని ఎంఈవో 1 భానుప్రకాష్ ఫిజికల్ డైరెక్టర్లకు సూచించారు. ఏఎస్‌జీఎఫ్ 69వ మండల స్థాయి సమావేశం మంగళవారం ఉంగుటూరు జడ్పీహైస్కూల్‌లో హెచ్ఎం అనిత అధ్యక్షతన నిర్వహించారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : జిల్లా విద్యాశాఖ సూచనల మేరకు త్వరలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే మండలస్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంఈవో రాంబాలాసింగ్ సూచించారు. బాపులపాడు మండల ఎస్‌జీఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో రాంబాలాసింగ్



సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

పేదలకు అండగా సీఎం సహాయనిధి

ప్రసాదంపాడు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వైద్యచికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మంగళవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో పాత పాడుకు చెందిన వేమండ లక్ష్మయ్యకు రూ.1.5 లక్షలు, రామవరప్పాడుకు చెందిన బొల్లు శ్రీదేవికి రూ.50 వేలు, జరుగు వెంకటేశ్వరమ్మకు రూ.50 వేలు, తేలప్రోలు గ్రామానికి చెందిన గాదే కార్తీక్ రూ.1.20 లక్షలు, ఉంగుటూరుకు చెందిన షేక్ మహబూబ్ సుభానిటీకి రూ. 80 వేలు ఎల్‌వోసీ పత్రాలు, చెక్కులను కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యంతో కలిసి యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొల్లా ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల యాజమాన్యం, అతిథులు

అమరావతి క్వాంటమ్ వాలీ హ్యాకథాన్‌ను
ఉద్యమంగా భావించాలి

పెనమలూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అమరావతి క్వాంటమ్ వాలీ హ్యాకథాన్ 2025 కేవలం పోటీ మాత్రమే కాదని, ఇదొక ఉద్యమంగా భావించాలని గంగూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు. మంగళవారం ధనేకుల ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కార్యక్రమ పోస్టరును అతిథులు, యాజమాన్య ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, అమరావతి క్వాంటమ్ వాలీ హ్యాకథాన్ 2025 అనేది సీఎం చంద్రబాబుతో ప్రారంభించిన ఏపీఎస్‌సీహెచ్ఈ ఆధ్వ ర్యంలో నడిపిస్తున్న ఒక విప్లవాత్మక జాతీయ క్వాంటమ్ టెక్నాలజీల రంగంలో విద్యార్థుల ఆధారిత ఆవిష్కరణలకు తలుపులు తెరవడం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, డీన్లు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.



స్టాప్.. సూసైడ్..!

ప్రపంచ వ్యాప్తంగా ఏటా పెరుగుతున్న ఆత్మహత్యలు

- మూడ్‌ను గుర్తిస్తే ఆత్మహత్యను ఆపొచ్చు
- దేశంలో ఏటా సుమారు 2 లక్షల ఆత్మహత్యలు
- అందులో యువతే అధికంగా ఉండటం ఆందోళన కలిగించే అంశం
- నేడు ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం

దేశంలో బలవన్మరణాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఐదేళ్లలో 30శాతం పెరిగినట్టు నివేదికలు చెబుతున్నాయి. కుటుంబ కలహాలు, ప్రేమించినవారు దక్కలేదని, పరీక్ష తప్పామని, ఆర్థిక ఇబ్బందులు, ఉద్యోగం లేదని, పంట పోయిందని, గిట్టుబాటు ధర రాలేదని ఇలా పలు కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచుతున్నారు. ఇలా అర్ధాంతరంగా లోకాన్ని విడిచిపోతున్న వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. చిన్నచిన్న కారణాలకే ప్రాణాలు వదిలేస్తున్న ఘటనలు పెరుగుతుండడంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యకు కారణాలను విశ్లేషిస్తే హాస్యాస్పదంగా అనిపించేలా ఉంటున్నాయి. ముఖ్యంగా ఆత్మహత్యలకు పాల్పడేవారిలో యువతే ఎక్కువగా ఉండడం ఆందోళనకరం. ఇలా ఆత్మహత్యకు పాల్పడుతున్న వారిలో కొన్ని లక్షణాలుంటాయని, వాటిని ముందుగానే గుర్తిస్తే ప్రాణాలతో కాపాడవచ్చని నిపుణులు చెబుతున్నారు. వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇస్తే ఆ ఆలోచనల నుంచి బయటపడేవచ్చని వైద్యులు వెల్లడించారు. నేడు ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం - విజయవాడ, ఆంధ్రజ్యోతి

ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ప్రస్తుత తరం యువత ప్రతి చిన్న విషయానికి ఆత్మహత్యకు పాల్పడుతోంది. వీటిని నివారించే ఉద్దేశంతో 2003 నుంచి ఏటా సెప్టెంబరు 10న ఆత్మహత్య నివారణ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్ (ఐఏఎస్‌పీ) ఏటా భిన్నమైన కార్యక్రమాలతో ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. "చర్చల ద్వారా ఆశ కల్పిద్దాం" అనే థీమ్‌తో మూడేళ్లుగా ఆత్మహత్యలపై అవగాహన కల్పించే చర్యలు చేపడుతున్నారు. సమస్యలతో బాధపడుతూ మానసికంగా బలహీనమయ్యాకే ఆత్మహత్య కు పాల్పడతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. అనవసర విషయాల కు ఆత్మహత్యలకు పాల్పడటం ఆందోళన కలిగించే అంశమని, సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని మానసిక వైద్యులు పేర్కొన్నారు.



యువతే ఎక్కువ

ప్రపంచంలో ఏటా ఏడున్నర నుంచి 8 లక్షల మంది ఆత్మహత్యకు పాల్పడితే ఒక్క భారత్‌లోనే 1.80 లక్షల నుంచి 2 లక్షల మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. వీరిలో ఎక్కువగా యువతే. నేషనల్ క్రైం రికార్డ్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) ప్రకారం 2022లోనే సుమారు 13వేల మంది యువత ఆత్మహత్య చేసుకున్నారు. ప్రతి ఏడాది ఈ సంఖ్య పెరుగుతూ వస్తోంది. రికార్డుల్లో నమోదవ్వని వివరాలు ఇంతకంటే ఎక్కువే. దేశంలో సగటున 3 నిమిషాల్లో ఒకరు ఆత్మహత్య చేసుకుంటున్నట్టు నివేదికలు చెబుతున్నాయి.

మూడు రకాల కారణాలు

ఆత్మహత్యకు పాల్పడేవారిలో మూడు రకాల కారణాలుంటాయి. మొదటిది జన్యుపరంగా సంక్రమిస్తుంది. కుటుంబంలో రెండు, మూడు తరాల్లో ఎవరైనా ఆత్మహత్య చేసుకున్నట్టయితే వారసుల్లో ఆత్మహత్య చేసుకునే ఆలోచన ప్రస్తుత తరానికి 8-10 రెట్లు పెరుగుతుంది. ఈ ప్రక్రియలో ముందుతరం వారికంటే వారి బిడ్డలు, మనవళ్లలో ఆందోళన, ఒత్తిడి ఎక్కువై ఆత్మహత్య పాల్పడేలా ప్రేరేపిస్తుంది. పెరిగిన వాతావరణం కూడా ఆత్మహత్యకు కారణమవుతుంది. దీర్ఘకాలిక వ్యాధులతో, నొప్పులు భరించలేనివారు, ఎక్కువకాలం కుటుంబంపై ఆధారపడుతున్నామనే భావనలో ఉండడం ఆత్మహత్యకు కారణాలుగా ఉన్నాయి, వీటన్నిటికి ఒకే కారణం మెదడులోని సెరటోనిన్ అనే రసాయనం తగ్గడం. దీంతో ఒత్తిడి, ఆందోళనకు గురై ఆత్మహత్యకు పాల్పడుతున్నారని చెబుతున్నారు.

ఆత్మహత్యకు పాల్పడేవారిని గుర్తించడమెలా?

ఆత్మహత్యకు పాల్పడాలనే ఆలోచన కలిగిన వారు అప్పటివరకు బాగానే ఉన్నప్పటికీ ఆలోచన కలిగిన తర్వాత ఒంటరిగానే ఉండానికి ఇష్టపడతారు. వారివద్ద ఉన్న విలువైన వస్తువులను ఎవరూ అడగకుండానే ఇచ్చేయడం, వేదాంతాలు మాట్లాడడం, పక్కనున్నవారు ఏం చెప్పినా, అడిగినా పోతేపోనీ లాంటి సమాధానాలు రావడం, నేను పోతే ఏం అవుతుందిలే వంటి మాటలు వచ్చినవారు ఆత్మహత్య ఆలోచనతో ఉన్నట్టు గుర్తించాలి. ఇలాంటి వారిని గుర్తించి మానసిక వైద్యుల వద్దకు తీసుకువస్తే ఈ ఆత్మహత్యలను నివారించవచ్చు

ఒంటరిగా వదలకూడదు
రాఘవేంద్రరావు, సైకాలజీ హెచ్‌ఓడీ, జీజీహెచ్



ఆత్మహత్య ఆలోచన ఉన్నవారిని గుర్తించి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదలకూడదు. ఆ ఆలోచన ఉన్నవారు తప్పించుకోవాలని ప్రయత్నిస్తారు. అలాంటివారిని విడిచిపెట్టకుండా ఉండడంతో పాటు వీలైతే నలుగురిలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నించాలి. తర్వాత వెంటనే మానసిక నిపుణులను సంప్రదించాలి. ఈ ఏడాది 'చర్చల ద్వారా ఆశ కల్పిద్దాం' అనే థీమ్‌తో ఆత్మహత్య నివారణ దినోత్సవం జరుపుకుంటున్నాం. ఆత్మహత్య మాట్లాడకూడని విషయం కాదు, మానసిక ఆందోళన ఉన్నవారే ఆత్మహత్య చేసుకుంటారనేది అపోహ, దీనికి ట్రీట్‌మెంట్ లేదు అనే అపోహ.. లాంటి అంశాలు ఈ ఏడాది థీమ్‌లో ఉన్నాయి. ఈ థీమ్‌లతో ప్రజలకు ఆత్మహత్యపై అవగాహన నిర్వహిస్తున్నాం.



రఘుపతి వెంకయ్య చిత్రం కింద ఉన్న పేరును తొలగించిన అధికారులు

రఘుపతి వెంకయ్య చిత్రం కింద ఉన్న పేరు తొలగింపు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాల కింద ఉన్న పేర్లలోని తప్పిదాలపై ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన వార్తకు ఆర్టీసీ అధికారులు స్పందించారు. అది తోటనరసయ్య చిత్రం కాదు అనే శీర్షికతో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. ఎట్టకేలకు ఆర్టీసీ బస్టాండ్‌లో ని రెండు చిత్రపటాల కింద ఉన్న పేర్లు రఘుపతి వెంకయ్య చిత్రపటాలని, తోట నరసయ్య చిత్రపటాలు కాదని గుర్తించారు. దీంతో రఘుపతి వెంకయ్య చిత్రపటం కింద ఉన్న తోట నరసయ్య పేరును తొలగించారు. అయితే దక్షిణాదిన చలనచిత్ర పితామహుడు రఘుపతి వెంకయ్య చిత్రం కింద ఉన్న పేరును రాయాల్సి ఉంది. అలాగే రెండో చిత్రాన్ని తోట నరసయ్య చిత్రంగా మార్చాల్సి ఉంది. ఏది ఏమైనా మచిలీపట్నం బస్టాండ్‌లోని స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలు అందరినీ ఆకర్షిస్తున్నాయి.

జాతీయ సాఫ్ట్ టెన్నిస్ జట్టుకు అనూష ఎంపిక



లబ్బీపేట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన ఎస్ అనూష భారత సాఫ్ట్ టెన్నిస్ జట్టుకు ఎంపికైనట్టు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డీ దిలీప్ కుమార్ తెలిపారు. కొరియాలో ఈ నెల 13 నుంచి 23 వరకు జరగనున్న 9వ ఏషియన్ సాఫ్ట్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌కు అనూష భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికూ ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్ షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించినట్టు తెలిపారు. అనూషను రాష్ట్ర అధ్యక్షుడు వీ శ్రీనుబాబు, కోశాధికారి బీ నీరజ శుభాకాంక్షలు తెలిపారు.

ఆంధ్ర ఉమెన్ టీ20 క్రికెట్ లీగ్
విజేత విజయవాడ బ్లాస్టర్స్

- ఫైనల్‌లో రాయలసీమ రాణీస్‌పై ఘనవిజయం

విజయవాడ స్పోర్ట్స్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ మైదానం వేదికగా 2 నుంచి 9 వరకు నిర్వహించిన ఆంధ్ర ఉమెన్ టీ-20 క్రికెట్ లీగ్ 2025 విజేతగా విజయవాడ బ్లాస్టర్స్ జట్టు నిలిచింది. మంగళవారం జరిగిన ఫైనల్‌లో రాయలసీమ రాణీస్‌తో తలబడిన విజయవాడ బ్లాస్టర్స్ జట్టు 13 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నీ విజేతగా నిలిచింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన విజయవాడ బ్లాస్టర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 165 పరుగులు చేయగా జట్టు బాటర్లలో కెప్టెన్ మేఘన 49 పరుగులు, మహంతి శ్రీ 37 పరుగులు, రంగ లక్ష్మి 33 పరుగులు చేసి జట్టు గౌరవప్రదమైన స్కోరు చేయడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే రాయలసీమ రాణీస్ బౌలర్లలో మాయస్టార్ అంజుమ్ 3 వికెట్లు తీయగా ధరణి జోషి, భార్గవి లక్ష్మి చెరో వికెట్ తీసుకున్నారు. అనంతరం 166 పరుగులు విజయ లక్ష్యంతో బరిలో దిగిన రాయలసీమ రాణీస్ జట్టులో గ్రీష్మ 55 పరుగులు మాయస్టార్ అంజుమ్ 53 పరుగులు తప్ప ఇతర బ్యాటర్లు రాణించకపోవడంతో నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి విజయ లక్ష్యానికి 13 పరుగుల దూరంలోనే నిలిచిపోయారు. విజయవాడ బ్లాస్టర్స్ బౌలర్లలో రిషిక కృష్ణన్ 3 వికెట్లు, బీ అనూష ఈ, మేఘన ఒక వికెట్ తీశారు.

రెండు విడతల డీఏ ప్రకటించాలి

- డెమొక్రటిక్ పీఆర్‌యూ



గవర్నర్‌పేట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దసరా కానుకగా ఉపాధ్యాయులకు రెండు విడతల డీఏ ప్రకటించాలని, ప్రతి ఏడాది సంప్రదాయంగా వస్తున్న పద్ధతిలోనే ఈ నెల 22 నుంచి అక్టోబరు 3 వరకు పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించాలని డెమొక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డీ శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక సంఘ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 22న ప్రారంభమౌతున్నాయని, దీనికి భిన్నంగా ఈనెల 24 నుంచి సెలవులు ప్రకటించడం భావ్యం కాదన్నారు. పండుగ సందర్భంగా దూర ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు సౌకర్యార్థం దసరా తరువాత రోజు వరకు సెలవులు ప్రకటించాలని కోరారు. సంఘ నేతలు పీ నాగరాజు, కోట సుందర్‌రావు, ఈ వెంకటరెడ్డి, ఏ శ్రీనివాస్, ఎం నాగేంద్ర పాల్గొన్నారు.

విజయవాడ ఉత్సవ్‌కు రండి..!

- యోగా గురువు రామ్‌దేవ్ బాబాకు ఎంపీ కేశినేని శివనాథ్ ఆహ్వానం

వన్‌టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఎంపీ కేశినేని శివనాథ్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, యోగా గురువు రామ్‌దేవ్ బాబా మంగళవారం యాదృచ్ఛికంగా ఒకరినొకరు కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) విజయవాడ సాంస్కృతిక వైభవం దేశమంతా చాటిచెప్పేలా నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ గురించి రామ్‌దేవ్ బాబాకు వివరించి విజయవాడ రావాల్సిందిగా కోరారు. దీనికి రామ్‌దేవ్ బాబా సానుకూలంగా స్పందించటమే కాక విజయవాడ ఉత్సవ్ జరిగే ఆ 11 రోజుల్లో ఒకరోజు తప్పకుండా వస్తానన్నారు. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సారథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడ ఉత్సవ్‌ను ఈనెల 22 నుంచి అక్టోబరు 2 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. దసరా ఉత్సవాలకు మరింత వన్నె తెచ్చేలా సంస్కృతీ సంప్రదాయాలు, ఆధ్యాత్మికత కలిసి పర్యాటకులతో పాటు భక్తులు, ప్రజలను అలరించేలా విజయవాడ ఉత్సవ్ ఉంటుందని వివరించారు. ఎంపీ కేశినేని శివనాథ్ వివరించిన అంశాలను రామ్‌దేవ్ బాబా చాలా ఆసక్తిగా ఆలకించారు.



ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కలుసుకున్న యోగా గురువు రామ్‌దేవ్ బాబా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్



జి.కొండూరులో డ్రోన్‌లో నానో యూరియా కలుపుతున్న తీరును పరిశీలిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

యూరియా కొరత లేదు

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

జి.కొండూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని రైతుల అవసరం మేరకే యూరియా, ఇతర ఎరువులు తీసుకువెళ్లి ఉపయోగించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జీ లక్ష్మీశ సూచించారు. మంగళవారం ఆయన ఎన్టీఆర్ జిల్లాలోని జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం, గంపలగూడెం, విస్సన్నపేట మండలాల్లో వి స్తృతంగా పర్యటించారు. డ్రోన్స్ ద్వారా వరి పైరుపై నానో యూరియా పిచికారీ విధానాన్ని పరిశీలించారు. పలుచోట్ల రైతులకు చేస్తున్న యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ఎరువుల వినియోగం విషయంలో వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తప్పక పాటించాలన్నారు. మొదటి, రెండో, మూడో విడతలో ఎంత మోతాదు వాడాలో తెలుసుకోవాలన్నారు. నానో యూరియా ప్రయోజనాలేమిటి, ఎలా వాడాలనే విషయాలపై మూడు రోజులుగా ఇంటింటికీ అధికారులు, సిబ్బంది వెళ్లి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో 32 డ్రోన్స్ ద్వారా స్ప్రేయింగ్ డెమో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నిరంతరం ఎరువుల రవాణా, సరఫరాపై పర్యవేక్షణ చేస్తున్నట్టు చెప్పారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులకు ఎరువులను అందిస్తున్నట్టు చెప్పారు. ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే
నిరవధిక సమ్మె

- ప్రైవేటు డిగ్రీ కాలేజీల సంఘాల ప్రకటన

అమరావతి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కాలేజీలకు ఫీజుల బకాయిలు, ఇతర సమస్యలను పది రోజుల్లో పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని, నిరవధికంగా కాలేజీలను మూసివేస్తామని ప్రైవేటు డిగ్రీ కాలేజీ యాజమాన్యాల సంఘాలు ప్రకటించాయి. రెండు ప్రధాన సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.రమణాజీ, సి.వి జయభాస్కర్ రెడ్డి, పి.జయరాం, పి.పెద్దిరాజు మంగళవారం వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా డిగ్రీ కోర్సులకు కొత్త ఫీజులు ఖరారు చేయాలని, డిగ్రీ కోర్సులకు ఫీజులు నిర్ణయించే అధికారం ఉన్నత విద్య కమిషన్ నుంచి యూనివర్సిటీల పరిధిలోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు డిమాండ్లు పేర్కొన్నారు.

కండక్టర్ ఎస్ఆర్, డబ్బుల బ్యాగ్ చోరీ

- పీఎన్‌బీఎస్‌లో ఘటన
- నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



సీసీ కెమెరాలో దొంగతనం దృశ్యాలు

బస్‌స్టేషన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో గుడివాడ డిపో పల్లెవెలుగు బస్సు కండక్టర్ కేఎం రెడ్డి వద్ద ఎస్ఆర్, డబ్బులు బ్యాగ్‌ను ఇద్దరు యువకులు అపహరించిన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. స్థానిక బస్‌స్టేషన్‌లోని గుడివాడ డిపో ప్లాట్‌ఫారం వద్ద చైర్‌లో పల్లెవెలుగు బస్సు కండక్టర్ కేఎం రెడ్డి కూర్చొన్నాడు. గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఆయన వెనుక నుంచి వచ్చారు. ఒక వ్యక్తి ఆయనతో మాట్లాడుతున్నట్టు నటించగా, మరో వ్యక్తి ఆయన వెనుక నుంచి కండక్టర్ ఎస్ఆర్, క్యాష్‌బ్యాగ్‌ను చాకచక్యంగా తీసుకుని వెళ్లిపోయాడు. కండక్టర్‌తో మాట్లాడుతున్న యువకుడు కూడా వెళ్లిపోయాడు. తర్వాత కండక్టర్ తన ఎస్ఆర్, క్యాష్ బ్యాగ్‌ను చూడగా కనిపించలేదు. దీంతో బాధితుడు బస్‌స్టేషన్ అధికారులకు తెలియజేసి కృష్ణలంక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు బస్‌స్టేషన్‌లోని సీసీ పుటేజ్‌ను పరిశీలించారు. నిందితులు విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద ఉన్నారని తెలుసుకుని వెళ్లి వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. విచారణలో నిందితులు ఎస్ఆర్, కండక్టర్ ఖాళీ బ్యాగ్‌ను కృష్ణానదిలో పడవేసినట్టు తేలింది. పోలీసులు వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. నిందితులు దొంగిలించిన సుమారు రూ.1600 పోలీసులు స్వాధీనం చేసుకుని కండక్టర్‌కు ఇచ్చినట్టు తెలిసింది.



రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్ కుటుంబ సభ్యులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో ఎస్ రమేష్ బాబు

దుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రి పై వేంచేసి ఉన్న దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కనకదుర్గమ్మను మంగళవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీ కృష్ణమోహన్ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ ఏఈవో ఎస్ రమేష్ బాబు, అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వారికి ఆశీస్సులందజేశారు. అనంతరం ఏఈవో వారికి అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

22 నుంచి దసరా సెలవులివ్వాలి

- పీడీఎఫ్ ఎమ్మెల్సీ గోపీమూర్తి



ఫైనాన్స్ సెక్రటరీ గౌతమ్‌కు ఉపాధ్యాయుల సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ గోపీమూర్తి, యూటీఎఫ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

గవర్నర్‌పేట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగ ఈనెల 22 నుంచి ప్రారంభమవుతున్న సందర్భం గా అప్పటి నుంచి రాష్ట్రంలో విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించాలని పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు, ఉన్నత విద్య డైరెక్టర్ నారాయణ గుప్తా, డైరెక్టర్ ఆఫ్ ట్రెజరర్ ఎన్ మోహనరావుకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లుతో కలిసి సచివాలయంలో విద్యాశాఖాధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అంత ర్ జిల్లా బదిలీలు డీఎస్సీ 2025 కంటే ముందు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లోని స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులను డీఎస్సీ 2025 కంటే ముందు చేపట్టాలని కోరారు. ప్లస్-2 పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీటీలను స్కూల్ అసిస్టెంట్‌ల ద్వారా వెంటనే భర్తీ చేయాలని, ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయుల పండిట్ పీఈటీ పోస్టులు అప్ గ్రేడేషన్ ఫైల్ ఆమోదం చేయాలని ఫైనాన్స్ సెక్రటరీ, జాయింట్ ఫైనాన్స్ సెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు అంతర్ జిల్లా బదిలీలు నిర్వహించాలని డైరెక్టర్, సెక్రటరీలను కోరారు.

కనకదుర్గమ్మ ఆసుపత్రికి వైద్యుల కేటాయింపు

ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనానికి వేలాది మంది భక్తులు సుదూర ప్రాంతాల నుంచి విచ్చేస్తుండగా భక్తుల ఆరోగ్య భద్రత నిమిత్తం అర్హత కలిగిన వైద్యులను డిప్యుటేషన్‌పై కేటాయించాలని దేవస్థానం ఈవో శీనానాయక్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు లేఖ రాశారు. ఈ మేరకు ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులను కేటాయిస్తున్నట్టు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి ఆదేశాలు జారీ చేయగా దేవస్థానానికి ఆదేశాలు అందాయి. ఈవో లేఖకు స్పందించి, ఇద్దరు అర్హత కలిగిన ఎంబీబీఎస్ డాక్టర్స్‌ను డిప్యుటేషన్ విధానంపై దుర్గగుడి ఆరోగ్య కేంద్రానికి కేటాయించినట్టు విజయవాడ కొత్తపేట యూఎఫ్‌డబ్ల్యుసీలో పనిచేస్తున్న డాక్టర్ సురేష్ బాబు, కృష్ణలంక యూపీహెచ్‌సీలో పనిచేస్తున్న డాక్టర్ ఉదయకృష్ణను దేవస్థానంలో విధులు నిర్విహించాలని వైద్యారోగ్యశాఖ ఆదేశాలిచ్చింది. ఆరోగ్య కేంద్రాన్ని ఇంకా మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని, అర్హత కలిగిన సిబ్బంది, సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, భక్తుల భద్రతే ప్రధానంగా ముందుకు వెళుతున్నామని, అటు మహామండపం వైపు, ఇటు ఘాట్ రోడ్డు వైపు రెండు వైపులా అంబులెన్స్‌లు ఏర్పాటు చేస్తామని ఈవో శీనానాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జంక్షన్‌లో భారీ వర్షం



హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జంక్షన్‌లో మంగళవారం భారీ వర్షం కురిసింది. దాదాపు అర్ధగంటకుపైగా ఎడ తెరిపి లేకుండా కురిసిన వర్షంతో రోడ్లు జలమయం అయ్యాయి. ప్రధానంగా విజయవాడ రోడ్డులో పాల కేంద్రం ఎదురుగా, కూడలిలో నూజివీడు రోడ్డు జలమయం అయ్యింది. ప్రధాన డ్రైనేజీలు పూడికతో నిండిపోయి మురుగు నీరు ప్రవహించక పోవడతో ఈ పరిస్థితి ఎదురవుతోంది.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	135 , 144, 155
చికెన్ విత్ స్కిన్	256
చికెన్ స్కిన్‌లెస్	266

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 545

బాలుడిని ఢీకొన్న ట్రాక్టర్

తోట్లవల్లూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : చాగంటిపాడు శివారు అళ్లవారిపాలేనికి చెందిన నాయుడు పూర్ణసాయి(6)ని ట్రాక్టర్ ఢీ కొట్టిన ఘటనపై సోమవారం అర్ధరాత్రి పోలీసులు కేసు నమోదు చేశారు. పూర్ణసాయి ఇంటి దగ్గర ఆడుకుంటుండగా వినోద్‌రెడ్డి ట్రాక్టర్ ఢీ కొట్టింది. దీంతో బాలుడికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన బాలుడిని ఉయ్యూరు, అక్కడి నుంచి విజయవాడ, అక్కడి నుంచి గుంటూరు ప్రైవేటు ఆస్పత్రికి కుటుంబసభ్యులు తరలించి చికిత్స చేయిస్తున్నారు. బాలుడు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడని, సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు సమాచారం రావటంతో తల్లి సుప్రియ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వినోద్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్టు హెడ్‌కానిస్టేబుల్ రామదాసు తెలిపారు.



గోపీచంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కవులు

ఘనంగా త్రిపురనేని గోపీచంద్ జయంతి

గుడివాడ, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి) : సామాజిక సమస్యల ఇతివృత్తమే గోపీచంద్ రచనలు అని గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కళాశాల ఎగ్జిక్యూటివ్ మెంటర్ ఎన్.ఎస్.ఎస్.వి రామాంజనేయులు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ వేదికలో తెలుగుభాషా వికాస సమితి ఆధ్వర్యంలో ప్రముఖ కవి త్రిపురనేని గోపీచంద్ జయంతి సభను నిర్వహించారు. తొలుత గోపీచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కొడాలి సోమసుందరరావు పాల్గొన్నారు. సమితి సమన్వయకర్త డీఆర్‌బీ ప్రసాద్, వాసవి జాగృతి అధ్యక్షుడు ఎస్.వి ప్రసాద్, మహిళ నాయకురాలు ఎన్.విజయలక్ష్మీ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్, ఏ.ఏ.ఎన్.ఎం డైరెక్టర్ శ్రీనివాస మూర్తి, మోకా మాధవరావు, గాదె మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ యూరియా అందిస్తాం



రామన్నపూడిలో రైతులతో మాట్లాడుతున్న ఏవో అనంతలక్ష్మి

• ఏడీఏ ఎస్.కవిత

గుడివాడ రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గుడివాడ వ్యవసాయ డివిజన్‌లో రైతులకు కావాల్సిన మేర 80 శాతం యూరియా వచ్చినట్టు ఏడీఏ ఎస్.కవిత మంగళవారం కార్యాలయంలో తెలిపారు. యూరియా బస్తాలు రైతులకు అందరికీ అందజేశామన్నారు. అధైర్యపడవద్దని, ఎంత మేరకు కావాలన్నా అంత సరఫరా చేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పెదపారుపూడి, నందివాడ, గుడివాడ మండలాలకు 33 వేల యూరియా బ్యాగులు అవసరమైతే 28 వేల యూరియా బ్యాగులు రైతులకు అందజేస్తామని తెలిపారు. ఎరువుల షాపుల 1345 మెట్రిక్ టన్నులు రైతులకు అందజేశామని తెలిపారు. ఎంత కావాలంటే అంత యూరియా పంపకానికి సిద్ధం చేసినట్లు తెలిపారు. వ్యవసాయాధికారులు బోలెం అనంతలక్ష్మి, త్రినాథ



పామర్రులో యూరియా కోసం క్యూలో ఉన్న అన్నదాతలు

అంజనేయరావు, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ యూరియా సరఫరా చేస్తామని మండల వ్యవసాయాధికారిణి బోలెం అనంతలక్ష్మీ అన్నారు. రామన్నపూడిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామన్నపూడి, తట్టివర్రు, సీపూడి, కాశిపూడి పరిధిలోని రైతులందరికీ బుధ, గురువారాల్లో యూరియా అందిస్తామన్నారు. రామన్నపూడి పీఏసీఎస్ చైర్మన్ సుంకర రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

కూచిపూడి: నిడుమోలు, కోసూరు, కూచిపూడి గ్రామాల్లో వ్యవసాయ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాల వద్ద 40 టన్నుల యూరియా పంపిణీ చేశారు. బుధవారం అయ్యంకి, మొవ్వ, మొవ్వపాలెం, కోసూరు, కాజ పీఏసీఎస్‌ల వద్ద మరో 70 టన్నుల యూరియా పంపిణీ చేయనున్నట్టు ఏవో సురేష్‌బాబు నాయక్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పామర్రు : రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని ఓ వైపు ప్రభుత్వం ప్రకటిస్తున్నా రైతాంగంలో ఆందోళనమాత్రం తగ్గడంలేదు. మంగళవారం పామర్రులోని ఎరువుల దుకాణంలో రైతులు యూరియా కోసం క్యూ కట్టారు. రైతుల అవసరాన్ని బట్టి కొన్ని చోట్ల వ్యాపారులు అధిక ధరలకు విక్రయాలు జరుపడంతోపాటుగా, రాజకీయ పలుకుబడి గల నేతల సిఫార్సులు ఉన్నవారికే యూరియాని అక్రమార్గంలో అందిస్తున్నారనే పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

పెదపారుపూడి : యలమర్రులోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద కౌలు రైతులు ఆందోళన చేశారు. కౌలు



నిడుమోలులో యూరియా పంపిణీ చేస్తున్న వ్యవసాయాధికారులు

రైతులు తుమ్మపూడి ఎలీషా, అనిల్, వాన రత్న, కొడాలి సామేలు, కాటూరి ప్రసాద్ అక్రమంగా తరలిస్తున్న సమాచారం తెలుసుకున్న రైతులు సొసైటీ దగ్గరకు చేరుకున్నారు. ఏవో ఆంజనేయులు ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి సొసైటీ దగ్గరకు వచ్చి ట్రాక్టర్‌లోని కట్టలు గోడౌన్‌కి ఆన్‌లోడ్ చేశారు. మంగళవారం రైతులకు అందజేసినట్లు ఏవో తెలిపారు.

పమిడిముక్కల : యూరికా కోసం రైతులు ఆందోళన చెందనవసరం లేదని, అందరికి అవసరమైన మేర పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మండల వ్యవసాయ అధికారి గణేశ్‌రెడ్డి అన్నారు. అమీనపురంలో పీఏసీఎస్‌కు మంగళవాఆరం 10 టన్నుల యూరియా రాగా ఎకరాకు అరకట్ట చొప్పున గరిష్ఠంగా 4 కట్టలు రైతులకు పంపిణీచేశారు.



పెదపారుపూడిలో ఆందోళన చేస్తున్న రైతులు



మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న జనసేన నాయకులు

కార్యకర్తల కుటుంబాలకు జనసేన అండగా ఉంటుంది

• జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ

గుడ్లవల్లేరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జనసేన క్రియాశీల సభ్యులైన వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి జనసేన నుంచి రూ.5 లక్షలు ఇచ్చి వారి కుటుంబానికి ఎంతో కొంత భరోసా కల్పించాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఏర్పాటు చేశారని జనసేన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బండ్రెడ్డి రామకృష్ణ అన్నారు. ఇటీవల కూరాడ లాకుదిగువకు చెందిన వాలిసెట్టి వనాజి జనసేన క్రియాశీల కార్యకర్త ఆటో ప్రమాదంలో మృతి చెందగా మంగళవారం జనసేన సెంట్రల్ కార్యాలయం నుంచి పవన్‌కల్యాణ్ సంతాప సందేశం, రూ.5 లక్షల చెక్కును వనాజీ కుటుంబ సభ్యులకు అందజేశారు. వనాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, జనసేన మండల అధ్యక్షుడు తోట చిన్నారి, వడ్లమన్నాడు పీఏసీఎస్ అధ్యక్షుడు అడపా బాబి, వెణుతురుమిల్లి గ్రామ సర్పంచ్ కొప్పినేని శేషవేణి, జనసైనికులు వెంకటేష్, రామకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ శివ నాగమణి

చట్టాలపై అవగాహన తప్పనిసరి

పెదపారుపూడి : మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివనాగమణి అన్నారు. మంగళవారం వెంట్రప్రగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహహింస కేసులు ఎక్కువ అవుతున్న సందర్భంలో మహిళలు చట్టాలపై అవగాహన చేసుకుని వాటిని ఎదుర్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

• వైద్యాధికారి టి.రాజేష్

పామర్రు, సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి):ప్రస్తుత వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పామర్రు మండల వైద్యాధికారి టి.రాజేష్ పేర్కొన్నారు. మంగళవారం పామర్రులో జరుగుతున్న ఇంటింటా ఫివర్ సర్వేలో ప్రజలకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. ప్రస్తుత కాలంలో దగ్గు, జలుబు వంటివి ఎక్కువగా వస్తాయని, వాటిని అశ్రద్ధ చేయకుండా వైద్యుల వద్ద తప్పని సరిగా చికిత్స చేయించుకోవాలన్నారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో దోమల ఉత్పత్తి జరిగే రబ్బరు టైర్లు, కొబ్బరిబోండాలను నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ముందస్తు చర్యలు తీసుకున్న గ్రామ



ప్రజలకు ఆరోగ్య భద్రతలపై సూచనలందిస్తున్న వైద్యాధికారి రాజేష్

పంచాయతీ అధికారి అబ్దుల్ సలీమ్ ఆధ్వర్యంలో సచివాలయ సహాయక ఇంజనీరింగ్‌అధికారులు పూజ, తనూజా, నవీన్, కాశీవిశ్వనాథ్‌ల పర్యవేక్షణలో అన్ని రక్షతనీటి ట్యాంకుల నీటి శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపారు. ఫివర్ సర్వేలో ఏఎన్ఎంలు విజయభాను, విజయలక్ష్మి, ఆశావర్కర్లు కమల, నాగలక్ష్మి, సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

కొమరవోలు గాంధీ ఆశ్రమంలో దాహం కేకలు

పామర్రు, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): కొమరవోలు శివారు గాంధీఆశ్రమం ఎస్సీకాలనీలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎనిమిదిరోజుల నుంచి తాగునీరు సరఫరా కాకపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో మంగళవారం జాతీయ రహదారిపై ఖాళీబిందెలతో రాస్తోరోకో చేశారు. రక్షిత నీటి చెరువులో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ రక్షిత నీటి పథకంలో గల బోరుకు వినియోగించే 7.5హెచ్‌పీ మోటార్‌కు గత పదిరోజుల క్రితం కాలం చెల్లి కాలిపోయింది. ప్రత్యామ్నాయంగా అదే సామర్థ్యం గల మోటార్ బిగించాల్సి ఉన్నప్పటికీ స్థానిక పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తాగునీరు కుళాయిల ద్వారా ప్రజలకు అందటం లేదు. రాస్తారోకో సమాచారం అందుకున్న ఎస్సై రాజేంద్రప్రసాద్, ట్రైనీ ఎస్సై సత్యకళ తనసిబ్బందితోపాటు ఎంపీడీవో జ్యోతి ఆప్రాంతానికి చేరుకుని



తాగునీటి కోసం రాస్తారోకో చేస్తున్న ఎస్సీ కాలనీవాసులు

ఆందోళనకారులకు సర్దిచెప్పే ప్రయత్నాలు చేశారు. పంచాయతీ రక్షిత నీటి పథకంలో సాంకేతిక ఇబ్బందుల వల్ల కాలిపోయిన మోటార్ స్థానంలో కొత్తది కొనుగోలు చేసి పంచాయతీ అధికారులు బిగిస్తారని , అప్పటి వరకు పామర్రు గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా ప్రతి వీధికి నీరు సరఫరా చేస్తామని చెప్పారు. దీంతో ఆందోళనకారులు శాంతించారు.

అదనపులోడు సర్వీసులకు రూ.8.40 లక్షల జరిమానా

తోట్లవల్లూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తోట్లవల్లూరులో మంగళవారం విద్యుత్ మీటర్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తొమ్మిది మండలాల నుంచి వచ్చిన సిబ్బందిని 30 బృందాలుగా ఏర్పాటు చేసి మీటర్ల తనిఖీలు చేపట్టారు. మీటర్ల తనిఖీ అనంతరం సూపరింటెండెంట్ ఇంజనీరు ఎం. సత్యానందం, ఉయ్యూరు డివిజన్ ఈఈ డి. కృష్ణనాయక్, విజిలెన్స్ ఈఈ సీహెచ్ వాసు, డిప్యూటీ ఈఈ జి. హేమకుమార్ విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 2,200 విద్యుత్ సర్వీసులను తనిఖీలు చేయగా 316 సర్వీసుల్లో నిబంధనలకు విరుద్ధంగా అదనపులోడు వినియోగం జరుగుతున్నట్టు గుర్తించారని తెలిపారు. ఈ 316 సర్వీసు వినియోగదారులకు రూ. 8.40 లక్షల



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఈ సత్యానందం, డీఈ కృష్ణనాయక్, హేమకుమార్

జరిమానా విధించామని తెలిపారు. ఇంకా చల్లపల్లి డిప్యూటీ ఈఈ శివనాగేశ్వరరావు, మండల విద్యుత్ ఏఈ దేవదాసు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ లావాదేవీలపై అప్రమత్తత అవసరం

గుడివాడ, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ఆన్‌లైన్ పద్ధతిలో లావాదేవీలు చేసేటప్పుడు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా పేర్కొన్న జాగ్రత్తలు తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ లిటరసీ(సి.ఎఫ్.ఎల్)పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆర్‌బీఐ అందిస్తున్న పథకాలపై అవగాహన ఉండాలన్నారు. ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇండియన్ బ్యాంకు



సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్రబాబు

మేనేజర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆలియా బేగం, ఎన్ఎస్ఎస్ సీవో సతీష్‌చంద్ర, కో-ఆర్డినేటర్ జి.జీవన్, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి కె.శ్రీనివాస్, పాల్గొన్నారు.

పేదరికంలేని సమాజమే ధ్యేయం

• ఎంపీడీవో సుహాసిని

కూచిపూడి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మొవ్వ మండలంలోని ప్రతి గ్రామాన్నీ పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గల గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీవో సుహాసిని పేర్కొన్నారు. మొవ్వ ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం గ్రామసర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, కార్యదర్శులకు గ్రామపంచాయతీ ప్రణాళికల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ లక్ష్యాలను వెల్లడించారు. ఆరోగ్యవంతమైన గ్రామంగా, బాలల స్నేహపూర్వక పంచాయతీగా, నీటి సమృద్ధి గల గ్రామంగా పచ్చదనం, పరిశుభ్రత గల గ్రామపంచాయతీగా, సామాజిక న్యాయం, భద్రత గల గ్రామంగా, స్వ యం సమృద్ధి, మౌలిక సదుపాయాలు గల గ్రామపంచాయతీగా, మహిళా స్నేహ



మొవ్వ ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సుహాసిని

పూర్వక పంచాయతీగా గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఏవో ఎన్.శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్ వి.ప్రభుకుమార్ పాల్గొన్నారు.

వెలుగు ఏపీఎం, సీసీలకు శిక్షణ

పామర్రు, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల్లో మన డబ్బులు-మనలెక్కల పట్ల ఏపీఎంలు ఎస్‌హెచ్‌జీ లీడర్లు అవగహన కలిగి యుండాలని డీఆర్‌డీఏ పీడీ హరహరనాథ్ అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో



అవగహన సదస్సులో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ హరహరనాథ్

వెలుగు ఏపీఎంలు, సీసీలకు ఒకరోజు శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఎస్ఎస్‌జిలో ఎంత పొదుపు ఉంది, ఎంత రుణాలు పొందారు, అప్పుఎంత అనే అంశాలను ఎలా పరిగణలోకి తీసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో డీపీఎం సత్యభామ, సుధాకర్, మునీంద్ర, మదు,పామర్రు ఏపీఎం తిరుపతయ్య , తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌కు అంతరాయం నేడు

నందివాడ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నందివాడ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం బుధవారం నందివాడ, జనార్దనపురం, వెన్ననపూడి, తుమ్మలపల్లి, శ్రీనివాసపురం, తమిరిశ గ్రామాలకు ఉదయం9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీబీ.శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

యూరియా కొరత లేదనడం దారుణం

గుడివాడ : ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన ఎరువుల కోసం గంటల తరబడి క్యూలైన్‌లో ఉంటున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి యూరియా కొరత లేదని చెప్పడం దారుణమని వైసీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ ఆరోపించారు. మంగళవారం స్థానిక ఆర్‌డీవో కార్యాలయం వద్ద వైసీపీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మూలకు వెళ్ళిన రైతు సేవా కేంద్రాల్లో నో స్టాక్ బోర్డులే దర్శనమిస్తున్నాయన్నారు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల వద్ద రైతులు బారులు తీరి కనిపిస్తున్నారన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ బాలాజీకి వినతిపత్రాన్ని అందజేశారు. నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, జడ్పీటీసీలు గోళ్ల రామకృష్ణ, ఎలిజబెత్ రాణి, నాయకులు గొర్ల శ్రీను, మట్టా జాన్‌విక్టర్, పెన్నేరు ప్రభాకరరావు, సాయన నాగబాబు, పాలేటి చంటి, కందుల నాగరాజు, తోట నాగరాజు, కొడాలి శివ, ఆంజనేయప్రసాద్, పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి సమష్టి కృషి తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గద్దె పుష్పరాణి

• ఎంపీపీ గద్దె పుష్పరాణి

గుడివాడ రూర ల్,సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పంచాయతీలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, వివిధ శాఖల అధికారులు కృషి చేయాలని ఎంపీపీ గద్దె పుష్పరాణి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచక 2.0పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కలిసి పంచాయతీల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. పంచాయతీల్లో వచ్చే పన్నులు సక్రమంగా వసూలు చేయాలని తెలిపారు.

పంచాయతీ అభివృద్ధికి ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు తీసుకుని ఆర్థికంగా పరిపుష్టి సాధించాలన్నారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని కోరారు. ముఖ్యంగా వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల్లో వచ్చిన నిధులు వినియోగించాలని కోరారు. ఇంచార్జ్ ఎంపీడీవో జె.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో జి.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : గ్రామ పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ 1.0, ట్రాన్సిషన్ 2 పీఏఐ 2.0 లకు సంబంధించి శిక్షణా తరగతులు మంగళవారం గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యలయంలో నిర్వహించారు. మండలంలోని ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. తొలుత మహాత్మాగాంధీ, బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ ప్రగతి, సాధించాల్సిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై చర్చించారు. గుడ్లవల్లేరు ఎంపీపీ సురేష్ పాల్గొన్నారు.

పమిడిముక్కల : గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, ఇంటి పన్నుల వసూళ్లలో దృష్టిసారించి ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషిచేయాలని ఎంపీడీవో సీతారామ రాజు అన్నారు. మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అన్ని ప్రభుత్వ శాఖ ఉద్యోగులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై పలుసూచనలు చేశారు. ఈవోపీఆర్డీ వెకంటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గాంధీ,అంబేడ్కర్‌ల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న పంచాయతీ సెక్రటరీలు



నాల్ సాహెబ్ ఆస్థానాలో బార్మి వేడుక

గూడూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మహమ్మద్ ప్రవక్త జన్మదినం (మిలాదున్ నబీ) సందర్భంగా మంగళవారం హజరత్ నాల్ సాహెబ్ ఆస్థానాలో బార్మి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బార్మి పుస్తక పఠనం అనంతరం తబ్రుక్ పంపిణీ చేశారు. ముస్లిం పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కొత్త విద్యుత్ లైన్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

కాలనీల విద్యుత్ సమస్యకు పరిష్కారం

పెడన, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కానూరు వీవర్స్ కాలనీ, జోగానందరావు కాలనీ, రాజీవ్‌నగర్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీలను రూరల్ విద్యుత్ ఫీడర్ నుంచి తప్పించి అర్బన్ విద్యుత్ ఫీడర్‌లోకి తెచ్చేందుకు ఏర్పాటు చేసిన కొత్త విద్యుత్ లైన్లను మంగళవారం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ప్రారంభించారు. బీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, మునిసిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ అబ్దుల్ ఖయ్యూం, పట్టణ టీడీపీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, విద్యుత్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న సీపీఐ నేత మోదుమూడి రామారావు

మున్సిపల్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలివ్వాలి

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రిటైర్డ్ మున్సిపల్ ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మచిలీపట్నం నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ నాయకులు ధర్నా నిర్వహించారు. మోదుమూడి రామారావు మాట్లాడుతూ, మునిసిపాలిటీలో కాంట్రాక్టు వర్కర్లకు సక్రమంగా జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పారిశుధ్య కార్మికుల పోస్టులలో భర్తీ చేయక పోవడం వల్ల పనిభారం పెరుగుతోందన్నారు. ఏఐటీయూసీ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, చైతన్యకుమార్, తురగా లక్ష్మయ్య, నీరంశెట్టి వెంకటేశ్వరరావు, దుర్గారావు, కోటేశ్వరరావు, దుర్గా, వీరమ్మ, సంధ్యారాణి, ముకుందమ్మ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.



మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన ర్యాలీ

మోపిదేవి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : డ్రగ్స్‌ను నిరోధించాలంటూ మంగళవారం మోపిదేవిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మోపిదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు పురవీధుల్లో తిరుగుతూ డ్రగ్స్ వినియోగం అరికట్టాలంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో డప్పు కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తహసీల్దార్ ఎం.హరనాథ్, జడ్పీటీసీ సభ్యుడు మెడబలిమి మల్లిఖార్జునరావు, ఎంపీపీ రావి దుర్గావాణి, పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం కోశాధికారి రావి నాగేశ్వరరావు, ఎస్సై సత్యనారాయణ పాల్గొని ధూమపానం వల్ల వచ్చే నష్టాలను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.జయంతి, సిబ్బంది పాల్గొన్నారు.



శ్మశాన వాటికను ఆక్రమించి పెంచుతున్న పచ్చగడ్డి

మందపాకల శ్మశాన వాటిక ఆక్రమణ

కోడూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మందపాకల శ్మశాన వాటిక ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారులు పశుగ్రాసం పెంచుతున్నారని గ్రామస్థులు తెలిపారు. మందపాకల గ్రామంలోని రత్నకోడు (తాలేరు)ను అనుకుని ఉన్న శ్మశాన వాటిక దాదాపు రెండు ఎకరాలు ఉండగా, కొంతమంది ఆక్రమించుకుని పశువుల మేత వేయటంతో ఎవరైనా మరణిస్తే తీసుకెళ్లటానికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని గ్రామస్థులు వాపోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో మృతదేహాల దహన కార్యక్రమాలను ఎక్కడ నిర్వహించుకోవాలో కూడా తెలియని పరిస్థితి నెలకొంటుందని ఆందోళన చెందుతున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి మందపాకల గ్రామంలోని రత్నకోడును అనుకొని ఉన్న శ్మశాన వాటికను సర్వే చేయించి ఆక్రమణలు తొలగించాలని కోరుతున్నారు.



విద్యాబోధన తీరు పరిశీలన

అవనిగడ్డ రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అశ్వారావు పాలెం ఉన్నత పాఠశాలలో బోధనా సామర్థ్యాలను ఎంఈవో ఎన్.శివశంకర్ రావు మంగళవారం పరిశీలించారు. సబ్జెక్టు బోధన ఎలా జరుగుతుందో ఆరా తీశారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారనే విషయమై సమగ్రంగా చర్చించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

రైతుబజారులో అన్నదానం



మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వినాయకుని కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలనిమచిలీపట్నం మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె నాని అన్నారు. మంగళవారం రైతుబజారులో వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని కుంచెనాని ప్రారంభించారు. టీడీపీ నాయకులు పి.వి. ఫణికుమార్, రైతుబజారు ఎస్టేట్ ఆఫీసర్ బలిచక్రవర్తి, పుప్పాల ప్రసాద్ పాల్గొన్నారు.



వివాదాస్పద పోతురాజు స్వామి దిమ్మెను పరిశీలిస్తున్న ఆర్డీవో స్వాతి, డీఎస్పీ రాజు



రేష్మకు ఆపరేషన్ చేసిన డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్, సూపరింటెండెంట్ ఆశాలత

కలెక్టర్ చొరవతో పొలిమేర వివాదం పరిష్కారం

బంటుమిల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కలెక్టర్ డీకే బాలాజీ చొరవతో రామవరపుమోడి, పల్లికొండ వారి మోడి గ్రామాల మధ్య ఏర్పడిన పొలిమేర వివాదాన్ని ఆర్డీవో స్వాతి, డీఎస్పీ రాజు మంగళవారం పరిష్కరించారు. రెండు గ్రామాల మధ్య పొలిమేరలో పోతురాజుస్వామి దిమ్మె ఉంది. ఈనెల 10వ తేదీ బుధవారం నుంచి రామవరపుమోడిలో గంగానమ్మ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. దీంతో పోతురాజుస్వామి దిమ్మె పునర్నిర్మాణ పనులు చేపట్టగా పల్లికొండ పైడేశ్వర రావు అభ్యంతరం తెలిపాడు. తన నివాస గృహానికి ఎదురుగా పోతురాజు దిమ్మె ఏర్పాటు చేయడం కుదరదని అభ్యంతరం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు.

కలెక్టర్ బాలాజీ ఆదేశాలతో ఆర్డీవో స్వాతి, డీఎస్పీ రాజు మంగళవారం పోతురాజుస్వామి దిమ్మెను పరిశీలించారు. దిమ్మె ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి పైడేశ్వరరావు శాశ్వత నిర్మాణం ఏర్పాటు చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. పైడేశ్వర రావును మందలిస్తూ గంగానమ్మ ఉత్సవాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా సమస్యను పరిష్కరించారు. పెద్దల సమక్షంలో పోతురాజు దిమ్మె నిర్మాణం పూర్తి అయ్యింది. ఉత్సవాలు ముగిసే వరకు ఇరువర్గాల మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, శాంతియుత వాతారణం నెలకొనేలా చర్యలు చేపట్టాలని సీఐ నాగేంద్ర ప్రసాద్‌ను డీఎస్పీ రాజా ఆదేశించారు.

డిప్యూటీ సీఎం కార్యాలయం చొరవ
బాలిక రేష్మకు ఆపరేషన్

మచిలీపట్నం టౌన్ : పిఠాపురానికి చెందిన విద్యార్థిని రేష్మ బందరులోని తమ బంధువుల ఇంట్లో ఉంటూ నిర్మలా స్కూల్‌లో చదువుకుంటోంది. రేష్మకు ముక్కు నుంచి రక్తం కారుతుండడంతో ఆమె తల్లి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కార్యాలయానికి తెలియజేసింది. డిప్యూటీ సీఎం కార్యాలయం సిబ్బంది బందరు జిల్లా ప్రభుత్వాసుపత్రికి ఫోన్ చేసి ఆపరేషన్ చేయాలని సూచించారు. సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత పర్యవేక్షణలో ఇఎన్‌టీ విభాగంలో వైద్యులు ఈ నెల 3వ తేదీన రేష్మ ముక్కుకు ఆపరేషన్ చేశారు. మంగళవారం రేష్మను డిశ్చార్జి చేశారు. ఆపరేషన్ విజయవంతం కావడంతో రేష్మ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

పంచాయతీల సమగ్రాభివృద్ధికి కృషి

అవనిగడ్డ రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయటానికి ప్రభుత్వం విస్తృతంగా కృషి చేస్తోందని, 2.0 కార్యక్రమాన్ని అమలు చేయటం ద్వారా సమగ్రాభివృద్ధికి తోడ్పాటునందించాలని ఎంపీడీవో మరియకుమారి విజ్ఞప్తి చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ తుంగల సుమతిదేవి, ఐసీడీఎస్ అధికారి శేషకుమారి, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. **మోపిదేవి** : మౌలిక వసతులు కల్పిస్తూ ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ రావి దుర్గావాణి, తహసీల్దార్ ఎం.హరినాథ్ చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధిపై అధికారులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీవో కేశకుమారి, పీడీసీఎస్ డీటీ కాశీబాబు, ఎంఈవోలు ఎ.వి.రమణ, జి.ఎల్.బి.గోపాల్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు. **నాగాయలంక** : పంచాయతీల నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టాలని ఎంపీడీవో కె.ఎం.చంద్రశేఖర్ ప్రజాప్రతినిధులు కార్యదర్శులకు సూచించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక 2.0 శిక్షణ కార్యక్రమం మంగళవారం జరిగింది. కె.ఎం.చంద్రశేఖర్ వ్యవసాయాధికారి, పశుసంవర్ధక శాఖాధికారి, సర్వేయర్ పాల్గొన్నారు.



మోపిదేవి, అవనిగడ్డలో అవార్డులు పొందిన ఉపాధ్యాయులను సత్కరిస్తున్న అధికారులు, పెడనలో రాధాకృష్ణమూర్తిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

మోపిదేవి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని ప్రముఖులు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జిల్లా, రాష్ట్రస్థాయి అవార్డులు పొందిన ఉపాధ్యాయులు, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులను సత్కరించారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన తుంగల చంద్రశేఖర్, జిల్లా స్థాయిలో అవార్డు పొందిన పి.జయంతి, ఏడాది కాలంలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లిఖార్జునరావు, రావి నాగేశ్వరరావు, నడకుదుటి జనార్థనరావు తదితరులు దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. మోపిదేవి సర్పంచ్ నందింగం మేరీరాణి, వైస్ ఎంపీపీ నడకుదుటి జనని కుమారి, కొక్కిలిగడ్డ సర్పంచ్ దిడ్ల జానకి , ఎంఈవోలు ఏ.వి.రమణ, జిఎన్‌బి.గోపాల్, ఇన్‌చార్జి ఎంపీడీవో పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ రూరల్** : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన కొమ్మినేని ఉదయ్ కుమార్, తుంగల చంద్రశేఖర్‌ను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఎంపీపీ తుంగల సుమతిదేవి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన వారిని సత్కరించుకోవటం మంచి విషయమన్నారు. ఎంపీడీవో మరియకుమారి, ఎంఈవో ఎన్.శివశంకర్ రావు, ఎంఈవో-2 అన్నపరెడ్డి పిచ్చియ్య, వైఎస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. **పెడన** : పట్టణంలోని 14వ వార్డులో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బంగ్లా స్కూల్) అభివృద్ధికి విశేష కృషి జరిపిన విద్యావేత్త, జిల్లా విశ్రాంత వృత్తి విద్యాశాఖాధికారి మట్టా రాధాకృష్ణమూర్తిని మంగళవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఎంఈవో-1 సలోమి, ఎంఈవో-2 వై.వి. హరనాథ్, హెచ్‌ఎం భాగ్యలక్ష్మి తదితరులు రాధాకృష్ణమూర్తి సేవలను కొనియాడారు.

శ్రీరామమూర్తి త్యాగం స్ఫూర్తిదాయకం



మోపిదేవి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కుమార్తెకు కిడ్నీ దానం చేసి ఆమెకు పునర్జన్మనిచ్చిన రిటైర్డ్ టీచర్ అడవి శ్రీరామమూర్తి స్ఫూర్తిగా నిలిచారని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. సురేష్‌బాబు పెదప్రోలు పంచాయతీ శివారు కప్తానుపాలెంలోని శ్రీరామమూర్తి ఇంటి వెళ్లి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన ను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ సమాజంలో తరిగిపోతున్న మానవ, కుటుబాల సంబంధాలు మెరుగుపరిచేలా తన ఆరోగ్యం, వృద్ధాప్యాన్ని సైతం లెక్కచేయకుండా కిడ్నీ దానం చేసిన శ్రీరామమూర్తి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ అవయవ దానం పట్ల అవగాహన పెంచుకొని, అవయవదానం కొరకు చొరవ చూపి మానవ, సామాజిక, కుటుంబ సంబంధాలు బలపడేలా ప్రయత్నించాలని సురేష్‌బాబు కోరారు.

బైక్‌జాతా విజయవంతం చేయండి

అవనిగడ్డ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ, విద్యారంగ ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15వ తేదీన నిర్వహించతలపెట్టిన ప్రచార రణభేరి బైక్ జాతాను జయప్రదం చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కనకారావు విజ్ఞప్తి చేశారు. అవనిగడ్డలో బైక్ జాతా పోస్టర్లు మంగళవారం ఆవిష్కరించారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా బైక్ జాతా నిర్వహిస్తున్నామన్నారు. కె.జీవేంద్రరావు, సింహాద్రి శ్రీనివాసరావు, పి.వి.ఆంజనేయులు, పి.శ్రీనుబాబు, సాంబశివరావు, ఎస్.ఎస్. స్వామి, కె.అశోక్, బేతి వెంకటేశ్వరరావు, బి.శివ నాగేశ్వరరావు, కె.నాగార్జున, తోట శివాజీ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బాలభాస్కరరావుకు నివాళి

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి భూపోరాటంలో మాలెంపాటి బాలభాస్కరరావు చేసిన ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు అన్నారు. మోదుమూడి శ్రీహరిరావు భవనంలో మంగళవారం భాస్కరరావు సంతాపసభ నిర్వహించారు. సీపీఐ నాయకులు శిర్విశెట్టి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సీపీఐ నాయకురాలు దేవభక్తుని నిర్మల మాట్లాడుతూ, భాస్కరరావు అడుగుజాడల్లో ప్రజా సమస్యలపై సీపీఐ నాయకులు ఉద్యమించాలన్నారు.

గణేశ్ ప్రెస్ రాధాకృష్ణకు ప్రముఖుల నివాళి

చల్లపల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గణేశ్‌ప్రెస్ అధినేత వక్కలగడ్డ రాధాకృష్ణకు మంగళవారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఘనంగా అంతిమ వీడ్కోలు పలికారు. ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, సజ్జా చలపతిరావు, దాసి సీతారామరాజు, ఉప్పాల సాంబశివరావు, అడపా గురవయ్య, అన్నపరెడ్డి శివరామప్రసాద్, నేతలు బుల్లా కిషోర్, దిరిశం వెంకట్రావ్, వాకా రామచంద్రరావు, నాయీ బ్రాహ్మణ సంఘ నేతలు రాధాకృష్ణ భౌతికకాయానికి నివాళులర్పించారు.

భోజనం ప్యాకెట్లు పంపిణీ

అవనిగడ్డ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : దివి మార్కెట్ యార్డు ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు కుమారుడు కొల్లూరి శరత్ చంద్ర పుట్టిన రోజు సందర్భంగా అవనిగడ్డలో నిరుపేదలు, వృద్ధులు, వికలాంగులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. వెంకటేశ్వరరావు దంపతులు, టీడీపీ నాయకులు బండే రాఘవ, మండలి రామ్మోహనరావు, ఘంటసాల రాజమోహనరావు, దాసినేని శ్రీనివాసరావు, షేక్ బాబావలి, అడపా శ్రీనివాసరావు, మెరుగు సోమిరెడ్డి, నాగిడి రాంబాబు, కొండవీటి గోవిందు, కొల్లూరి ఇమ్మానియేలు, కొల్లూరి వాసు, మెరుగు రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సిఫార్సు మేరకే నత్రజని ఎరువులు వాడాలి

మోపిదేవి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వరి పంటలో వ్యవసాయ శాఖ అధికారులు సిఫార్సు చేసిన మేరకే రసాయన ఎరువులు వినియోగించాలని కృషి విజ్ఞాన కేంద్ర సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి తెలిపారు. వెంకటాపురం, అన్నవరం, రావివారిపాలెం గ్రామాల్లో శాస్త్రవేత్తల బృందం పర్యటించి పంటలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎ రువులు అధికంగా వాడితే చీడపీడలు పం టను దెబ్బ తీస్తాయన్నారు. శాస్త్రవేత్త వెంకట లక్ష్మీ, ఏవో కె.హెబ్సిబా రాణి పాల్గొన్నారు.

గురివిందగుంటలో పొలం పిలుస్తోంది

పెడన రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రైతులు అవసరం మేరకే రసాయన ఎరువులు వినియోగించాలని జిల్లా వ్యవసాయ పరిశోధన కేంద్రం (మచిలీపట్నం) డిప్యూటీ డైరక్టర్ జ్యోతి రమణ అన్నారు. గురివిందగుంట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులతో సమావేశం నిర్వహించారు. వరిలో ఆకుముడత, పొడ తెగులు నివారణ చర్యలను సూచించారు. సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి పద్మజ, మండల వ్యవసాయాధికారి సజ్జ జెన్ని, ఎఈవోలు మధు, బాబు రైతులు పాల్గొన్నారు.

టెన్నిస్ జట్ల సెలక్షన్లు రేపు

గూడూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కృష్ణాజిల్లా టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంట్ సెలక్షన్లు ఈనెల 11న విజయవాడ ఐజీఎంసీ స్టేడియంలో జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కృష్ణాజిల్లా కార్యదర్శులు ఎం. అరుణ, గంపా రాంబాబు తెలిపారు. అండర్-14, అండర్-17 బాలురు, బాలికల విభాగంలో జరిగే ఈ పోటీలకు విద్యార్థులు 2025-26 స్టడీ సర్టిఫికెట్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు.



మండలి కృష్ణారావుకు నివాళి

నాగాయలంక : మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు నిరాటంకంగా జరుగుతున్నాయి. మంగళవారం 37వ రోజున జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి, అవనిగడ్డ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాయపూడి వే ణుగోపాలరావు పూలమాల వేసి నివాళులర్పించారు. తలశిల స్వర్ణలత, మెండు లక్ష్మణరావు, మండలి ఉదయభాస్కర్, తలశిల వెంకట నరసింహారావు, దున్నా రాజేష్, అంబటి శ్యాంప్రసాద్, గుడివాక శివాజీ, చన్నగిరి లతా మోహన్, తాడేపల్లి వెంకట పాపారావు, తోట మానస, బండ్రెడ్డి అనురాధ, తానంకి చంటి, ముక్కొల్లు శివరావు, షేక్ జానీ, ముమ్మారెడ్డి శ్రీనివాసరావు, సబ్బినేని మహేష్, తలశిల శివ రామకృష్ణ, తలశిల శివశంకర్, కైతేపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ** : మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావుకు మంగళవారం కూటమి నేతలు ఘనంగా నివాళులర్పించారు. దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు నేతృత్వంలో డీసీ వైస్ ఛైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, రేపల్లె రవీంద్ర, చుండూరు నాగేశ్వరరావు, భోగాది రాజ్ కుమార్‌లు ఘనంగా నివాళులర్పించారు. కూటమి నేతలు యాసం చిట్టిబాబు, మత్తి శ్రీనివాసరావు, రాజనాల వీరబాబు పాల్గొన్నారు.